సాక్షి 24|7

విజయనగరం

ఆదివారం 7-1-2018

విజయనగరం రాజీవ్ క్రీడా ప్రాంగణంలో రేడియో మిర్చి, ఆఫీసర్స్ ఛాయిస్ సంయుక్తంగా నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ ఆహూతులను కట్టిపడేసింది. సినీ నేపథ్య గాయకులు గీతామాధురి, అనుదీప్ దేవ్‌ల పాటలకు కుర్రకారు ఉత్సాహంగా ఉల్లాసంగా స్టెప్పులేశారు.



-2లో...



నాన్నను చూసే లాఠీ పట్టా...

SUNDAY SPECIAL

- తండ్రి కోరికపై ఆంధ్రాకొచ్చిన 'ఐపీఎస్'
- గ్రేహౌండ్స్ కమాండంట్‌గా తొలి అడుగు
- మరో ఐపీఎస్‌తో ప్రేమ వివాహం
- తాజాగా పార్వతీపురంలో పోస్టింగ్
- ఏఎస్పీ దీపిక ఎం.పాటిల్‌తో 'సాక్షి' ఇంటర్వ్యూ

వారిది పోలీస్ కుటుంబం... తండ్రి ఉన్నతాధికారి కావడంతో చిరు ప్రాయం నుంచి ఖాకీ దుస్తుల మధ్య పెరిగారు... లాఠీలతో ఆడుకున్నారు... పెరిగి పెద్దయ్యాక ఇటు సోదరుడు... అటు భర్త కూడా అదే శాఖలో ఉన్నత స్థానాల్లో ఉండటంతో సమాజంలో ఆ విభాగానికి ఉన్న గుర్తింపు ఏమిటో తెలుసుకున్నారు. దాని ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేయగలమని గుర్తించారు. అదే ఆమెలో పోలీస్ అధికారి కావాలన్న కోరికకు ప్రేరణగా నిలిచాయి. తొలి ప్రయత్నంలోనే ఐపీఎస్ సాధించారు. అసాధారణమైన గ్రేహౌండ్స్ కమాండంట్‌గా రాటుదేలారు. ఇప్పుడు పార్వతీపురం ఏఎస్పీగా కొత్త బాధ్యతలు చేపట్టారు. ఆమే దీపికా ఎం పాటిల్. ఆంధ్రాలో పుట్టి ఝార్ఖండ్‌లో స్థిరపడిన తెలుగు పోలీస్ కుటుంబానికి చెందిన ఆమెతో 'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూ ఈ వారం సండే స్పెషల్.

- సాక్షి ప్రతినిధి, విజయనగరం

సాక్షి: దీపిక ఎం పాటిల్. మీ పేరులోనే వైవిధ్యం కనిపిస్తోంది?

దీపిక: మా నాన్న మండవ విష్ణు వర్ధన్.. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా సమీపంలోని కృష్ణా జిల్లా ఆమదాలలంక గ్రామంలో పుట్టారు. నాన్న వాళ్లది వ్యవసాయ కుటుంబం. ప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్‌ల మీదే ఆధారపడి చదువుకుని ఐపీఎస్ సాధించారు. నా భర్త విక్రాంత్ పాటిల్ 2012 తమిళనాడు కేడర్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం విజయనగరం ఓఎస్‌డీగా పనిచేస్తున్నారు. మాది ప్రేమ వివాహం. నాన్న ఇచ్చిన ఇంటిపేరును అలానే

- మిగతా 2వపేజీలో ▶

నాన్నను చూసే లాఠీ పట్టా...


ఏఎస్పీ దీపిక ఎం.పాటిల్

▶ మొదటి పేజీ తరువాయి

ఉంచేసి దాని పక్కన నా భర్త ఇంటిపేరుని చేర్చుకున్నాను. అందుకే దీపిక ఎం పాటిల్‌గా స్థిరపడ్డాను.

సాక్షి: బాల్యం, విద్య, కుటుంబ విశేషాలు?

దీపిక: మాది పోలీసు కుటుంబం. నాన్న ఆంధ్రాలో పుట్టినప్పటికీ వృత్తిరీత్యా ఝార్ఖండ్‌లో స్థిరపడటంతో అక్కడే నా బాల్యం ప్రారంభమయ్యింది. నాన్నకు ఏటా బదిలీ అవుతుండటంతో తరచూ మేము కూడా ఆయనతో పాటు అనేక ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఝార్ఖండ్‌లో ప్రారంభమైన విద్యాభ్యాసం నాన్న బదిలీ ప్రాంతాల్లో కొనసాగింది. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియెట్ వరకు 13 స్కూళ్లు మారాల్సివచ్చింది. రాజస్థాన్‌లోని బిట్స్ పిలానీలో ఇంజినీరింగ్ పూర్తి చేశాను.

సాక్షి: ఆంధ్రాలో గ్రేహౌండ్స్ కమాండర్‌గా ఎలా మారారు?

దీపిక: మా అమ్మానాన్న నన్ను ఎంతో క్రమ శిక్షణతో పెంచారు. నాన్న ఉద్యోగ విధుల్లో తీరిక లేకుండా ఉన్నప్పటికీ అమ్మ పోస్టు గ్రాడ్యుయేట్ కావడంతో నన్ను బాగా చదివించేది. ఆడపిల్లలంటే కేవలం పెళ్లి వస్తువుగా నేటి సమాజం చూస్తోంది. పెళ్లి చేసేస్తే బాధ్యత తీరిపోతుందని భావించేవాళ్లే ఎక్కువ. కానీ మా ఇంట్లో ఆ పరిస్థితి లేదు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనే భావనతో నా తల్లిదండ్రులు నన్ను ప్రోత్సహించారు. 2013లో సివిల్స్ రాశాను. మొదటి ప్రయత్నంలోనే 2014లో ఐపీఎస్‌గా ఎంపికయ్యాను. గ్రేహౌండ్స్ కమాండర్‌గా మొదటి సారిగా పనిచేసే అవకాశం లభించింది. నాన్న, అన్నయ్య, భర్త ఐపీఎస్‌లే కాబట్టి పోలీసుల విధులు ఏ విధంగా ఉంటాయి, సమస్యలను ఏ రకంగా పరిష్కరిస్తారో దగ్గరగా చూసేదాన్ని కాబట్టి గ్రేహౌండ్స్ కమాండర్‌గా పెద్ద కష్టమేమీ అనిపించలేదు. నాన్న ఆంధ్రాలో జన్మించారు కాబట్టి ఆంధ్రాలో పనిచేయాలనుకునేవారు. ఆయన కోరిక నా ద్వారా తీరింది.

సాక్షి: చిన్న వయసులోనే పెద్ద బాధ్యతలు చేపట్టారు?

దీపిక: నేటి యువత శక్తివంతమైనది. యువత సాధించలేనిది ఏదీ లేదు. క్షణికావేశంలో తప్పటడుగులు వేస్తూ తప్పుడు నిర్ణయాలతో తమ జీవితాలను పాడుచేసుకుంటున్నారే తప్ప భావిభారతావనికి అవసరమైన పౌరులుగా తయారు కావడం లేదు. దేశం మనకేమిచ్చింది అనే కంటే దేశం కోసం మనం ఏం చేశామని ఆలోచించే వారు చాలా తక్కువ. దేశం గర్వించదగ్గ పౌరులుగా యువత తయారు కావాలి.

సాక్షి: సరదాలు, సంతోషాలు?

దీపిక: చిన్నప్పుడు అమ్మా, నాన్న ఆట విడుపుకోసం గుర్రపు స్వారీకి నన్ను తీసుకెళ్లేవారు. అది అలవాటుగా మారింది. గుర్రపు స్వారీ చేయడం ఎంతో ఇష్టం. స్విమ్మింగ్, టెన్నిస్ ఆడడం కూడా ఇష్టం. అలాగే పెయింటింగ్స్ వేయడం, మంచి పుస్తకాలను చదవడం అలవాటు. జంక్‌పుడ్స్, పిజ్జా, బర్గర్, ఐస్‌క్రీం వంటివి ఎక్కువగా తింటుంటాను. చాక్‌లైట్ ఫ్లేవర్ ఐస్‌క్రీమ్ అంటే ఇష్టం. పింక్ కలర్ ఇష్టం. ఆ రంగు దుస్తులు మహిళలకు ఎక్కువ అందాన్నిస్తాయి. చిన్నతనంలో సినిమాలు చూసేదాన్ని, కానీ సినిమాల్లో ప్రజలకు ఉపయోగకరమైన అంశాలకంటే అనవసరమైనవే ఎక్కువగా ఉంటున్నాయి. వాటిని చూసి యువత చెడిపోయే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడొస్తున్న సినిమాల్లో ఒకటి , రెండు తప్ప మిగతా సినిమాలన్నీ కామెడీ, ద్వంద్వ అర్థాలతో ఉన్న సినిమాలే కాబట్టి చూడాలనిపించడం లేదు.

సాక్షి: ఐపీఎస్‌ను ఏరికోరి పెళ్లిచేసుకోవడానికి కారణం?

దీపిక: అన్నయ్య హర్షవర్ధన్, విక్రాంత్ పాటిల్ మంచి స్నేహితులు. తరచూ అన్నయ్యతో కలసి ఆయన రావడంతో పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. ఇరువురి ఇష్టాన్ని తెలుసుకున్న తల్లిదండ్రులు మా వివాహం జరిపించారు. సమాజంలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ప్రజలకు సేవచేసే భాగ్యంతో పాటు వ్యవస్థను అదుపులో ఉంచే అధికారం కూడా మనకు ఉంటుందని నాన్న తరచూ చెబుతుండేవారు. నాన్న చెప్పిన మంచి మాటలు, ప్రజలకు పోలీసు వ్యవస్థ ద్వారా ఆయన చేస్తున్న సేవలు చూసి ఐపీఎస్ అంటే ఇష్టం ఏర్పడింది.


భర్త, ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటిల్‌తో వివాహ బంధం

‘కోట’బజార్ ‘ఆదర్శ’ం

లేట్‌గా ప్రారంభమైనా... లేటెస్టుగా మారనుంది. రాష్ట్రంలోనే మోడల్‌గా తీర్చిదిద్దేందుకు ఎంపికైంది. సాంకేతిక పరిజ్ఞానంతో ప్రత్యేక సౌకర్యాలను సంతరించుకోనుంది. ఇప్పటికే అత్యధిక అమ్మకాలతో జిల్లాలోనే ముందంజలో నిలిచిన శృంగవరపుకోట రైతు బజార్‌ను మోడల్‌గా ఎంపిక చేస్తూ జిల్లా యంత్రాంగం నిర్ణయించింది.



- మోడల్ రైతుబజార్‌గా తీర్చిదిద్దేందుకు ఎంపిక
- రూ. కోటి నిధులతో సరికొత్త హంగులు
- ఉత్తర్వులు విడుదల చేసిన ఉన్నతాధికారులు

శృంగవరపుకోట: రాష్ట్రంలో జిల్లాకొకటి వంతున 13 రైతుబజార్లను మోడల్(నమూనా) బజార్లుగా మా ర్చేందుకు రాష్ట్ర ఉన్నతాధికారులు నిర్ణయించారు. మార్కెటింగ్‌శాఖ గతంలో పంపించిన ప్రతిపాదనల మేరకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని, త్వరలో సకల సదుపాయాలతో సర్వాంగ సుందరంగా రైతు బజార్లు రూపుదిద్దుకోనున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. మన జిల్లా నుంచి శృంగవరపుకోట రైతుబజార్ ఎంపికైంది. ఈ మేరకు మార్కెటింగ్‌శాఖ కమిషనర్ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి.

అమ్మకాల్లో అగ్రస్థానం

జిల్లాలో ఇప్పటికే ఏడు రైతుబజార్లున్నాయి. వీటిలో గంట్యాడ మండలం కొటారుబిల్లి రైతుబజార్ ప్రారంభం కాలేదు. మిగిలిన ఆరు బజార్లలో ఎస్.కోట ఇటీవలే ప్రారంభమైంది. అయితే అధికారుల అంచనాలు తారుమారు చేస్తూ ఈ రైతు బజార్ అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. మోడల్ రైతుబజార్‌కు ప్రతిపాదనలు పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించటంతో జిల్లా మార్కెటింగ్ అధికారులు ఎస్.కోట రైతు బజార్‌ను ప్రతిపాదించారు.

ఏర్పాటుకానున్న సౌకర్యాలివే...

ఎస్.కోట రైతుబజార్‌లో రూ.2లక్షలతో ఎల్‌ఈడీ స్క్రీన్, రూ. 50వేలతో కంప్యూటర్, రూ లక్షతో సీసీ కెమెరాలు, రూ. 10లక్షలతో 22 స్టాల్స్, రూ. 16వేలతో అడ్రసింగ్ సిస్టమ్, రూ. 1.25లక్షలతో ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు మార్కెటింగ్‌శాఖ నుంచి నిధులు కేటాయించినట్టు ఆ శాఖ ఏడీ శ్రీనివాసరావు తెలిపారు. ప్రధాన రహదారి, పక్కనే ఆర్టీసీ కాంప్లెక్స్, అభివృద్ధికి తగినంత ఖాళీ స్థలం, వినియోగదారుల డిమాండ్, వ్యాపారానికి సిద్ధపడ్డ రైతులు వంటి అన్ని అంశాలు ఎస్.కోట రైతుబజార్‌కు అనుకూలంగా నిలిచాయి. మోడల్‌హోదాతో ఎలక్ట్రానిక్ డిస్‌ప్లే, కోల్డ్‌స్టోరేజీ ప్లాంట్, ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్, సీసీ కెమెరాలతో ప్రత్యేక నిఘా. కంప్యూటర్, ఇంటర్నెట్, ఆల్ ఇన్ వన్ షాపు, రైతులకు యూనిఫాం వంటి సౌకర్యాలు సమకూరనున్నాయి.

ఉన్నతాధికారులనుంచి అనుమతి

కమిషనర్ ఆదేశాల మేరకు ఎస్.కోట రైతుబజార్‌ను మోడల్‌గా మార్చాలన్న ప్రతిపాదనలకు అనుమతి లభించింది. దీనివల్ల మరిన్ని సౌకర్యాలు సమకూరుతాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం.

– శ్రీనివాసరావు, ఏడీ, మార్కెటింగ్‌శాఖ

ఉల్లాసంగా.. ఉత్సాహంగా....

విజయనగరం టౌన్: ఓ వైపు మంచుతెరలతో చలి కుమ్మరించేస్తోంది. అయినా రాజీవ్ క్రీడా ప్రాంగణంలో ఎవ్వరూ చలించడం లేదు. ఆ చల్లని వాతావరణంలో గీతామాధురి... అనుదీప్‌దేవ్‌ల గీతాలు వెచ్చని అనుభూతిని అందించాయి. హుషారైన పాటలు.. అందుకు లయబద్ధంగా సాగిన నృత్యాలు వారిని కదలనివ్వకుండా చేశాయి. రేడియో మిర్చి ఆఫీసర్స్ ఛాయిస్ సంయుక్తంగా శనివారం రాత్రి నిర్వహించిన మ్యూజిక్ కన్సర్ట్ ఆద్యంతం ఉల్లాసంగా సాగింది. సినీ నేపథ్య గాయనీ గాయకులు గీతామాధురి, అనుదీప్ దేవ్ ఆలపించిన ‘గరుడవేగా’ చిత్రంలోని సన్నీలియోన్ నర్తించిన ‘డియ్యో..డియ్యో డిస్కులక...’ చిరంజీవి నటించిన ఖైదీ నంబర్ 150 సినిమాలో ‘అమ్మడూ.. లెట్స్‌డూ కుమ్ముడూ...’, గబ్బర్ సింగ్ చిత్రంలోని ‘దేకో..దేకో గబ్బర్ సింగ్...’, స్పైడర్ చిత్రంలోని ‘స్పైడర్...స్పైడర్....’, జనతా గ్యారేజ్ నుంచి ‘నేను పక్కా లోకల్....’ వంటి పాటలకు కుర్రకారు ఉత్సాహంగా స్టెప్పులేశారు. కార్యక్రమానికి కరూర్ వైశ్యాబ్యాంక్, హోండా, లైన్‌లైట్, గో రూరల్ సంస్థలు స్పాన్సర్లుగా వహించగా సాక్షి మీడియా పార్టనర్‌గా వ్యవహరించింది. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో కార్యక్రమాన్ని వీక్షించి, ఆనందం వ్యక్తం చేశారు.


గీతామాధురి


అనుదీప్‌దేవ్



చిట్టితల్లిని బతికించరూ...



బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతున్న చిన్నారితో తల్లిదండ్రులు

ఆ చిట్టితల్లి ప్రాయం మూడేళ్లు...లేలేత ప్రాయంలోనే అనుకోని కష్టం వచ్చింది. తల్లిదండ్రులు నిరుపేద గిరిజనులు కావడంతో ఉన్నంతలో జిల్లాలోని ఆసుపత్రులను ఆశ్రయించి తమకున్న ఆర్థిక స్థోమత మేరకు వైద్యం చేయించారు. అయినా నయం కాలేదు. ఇంతలోనే ఆ చిట్టితల్లిని పరీక్షించిన వైద్యులు బ్లడ్ క్యాన్సర్ సోకిందని ప్రాథమిక దశలోనే ఉందని చెప్పడంతో తల్లిదండ్రులకు గుండె ఆగినంత పనైంది. విశాఖలో వైద్యం కోసం వెళ్లగా అక్కడ వైద్యులు తక్షణమే వైద్యం అందించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేకపోవడంతో దాతల సాయం కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే..

- బ్లడ్ క్యాన్సర్‌తో వేదన
- దాతల సాయం కోసం ఎదురు చూపులు
- నిరుపేద గిరిజన దంపతుల వేడుకోలు

గుమ్మలక్ష్మీపురం/కురుపాం: కురుపాం మండలం వలసబల్లేరు పంచాయతీ వలసగూడ గ్రామానికి చెందిన బిడ్డిక విశ్వనాథ్, విజయ గిరిజన దంపతుల ముద్దుల కుమార్తె వైష్ణవి. మూడేళ్ల వయసులోనే బ్లడ్ క్యాన్సర్ సోకిందన్న సమాచారం వైద్యులు చెప్పడంతో ఆ తల్లిదండ్రులు షాక్‌కు గురయ్యారు. తొలుత చిన్నారి దగ్గు, జ్వరంతో బాధపడుతుండగా గుమ్మలక్ష్మీపురం మండలంలోని భద్రగిరి ఆసుపత్రికి తీసుకువెళ్లారు. రక్త పరీక్షలు చేసిన వైద్యులు మలేరియా కాదని చెబుతూ మందులిచ్చి పంపినట్టు తెలిపారు. మందులు వాడినా ఫలితం లేకపోవడంతో జ్వరం కూడా తగ్గుముఖం పట్టకపోవడంతో విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ వారం రోజుల పాటు ఉంచి వైద్య సేవలందించారు. జ్వరం తగ్గుముఖం పట్టడంతో ఇంటికి తెచ్చేశామని, మళ్లీ జ్వరం రావడంతో నెల్లిమర్లలోని మిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షలు చేసి బ్లడ్ క్యాన్సర్ ఉందని నిర్ధారించి విశాఖ తీసుకువెళ్లాలని సూచించినట్టు తెలిపారు. ఈ క్రమంలో వారం కిందట విశాఖలోని మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా వైష్ణవికి రక్తం తక్కువగా ఉందని, ప్లేట్‌లెట్స్ ఎక్కించేందుకు కనీసం రూ.45వేలు కట్టాలని వైద్యులు సూచించడంతో చేసేదిలేక తీరని వేదనతో ఇంటికి తీసుకువచ్చామని ఆవేదనతో చెప్పారు. నిరుపేదలమైన తాము తమ చిన్నారిని ఎలా బతికించుకోవాలో తెలియడం లేదని రోదిస్తున్నారు. దాతలెవరైనా ఉంటే తమ చిన్నారికి సాయం చేసి జీవితాన్ని ఇవ్వాలని వేడుకొంటున్నారు. మనసున్న మారాజులు ముందుకొచ్చి మా చిన్నారికి బతుకి నివ్వాలని కోరుతున్నారు. దాతలెవరైనా 9492928824 ఫోన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వృద్ధుని మృతి



మృతి చెందిన సాంబమూర్తి

పార్వతీపురం: పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఓ వృద్ధుడు శనివారం అనుకోకుండా మృతి చెందాడు. పట్టణ శివారున ఉన్న గిజబ కాలనీకి చెందిన మరడాన సాంబమూర్తి(65) మతి స్థిమితం లేక కొన్ని నెలలుగా పట్టణంలో అనేక ప్రాంతాల్లో తిరుగుతున్నాడు. ఎక్కువగా ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతుండేవాడు. సాంబమూర్తి భార్య సరోజని అప్పుడప్పుడూ భర్తకు భోజనం కూడా తెచ్చి పెడుతూ ఉండేది. ఇంటికి రమ్మని పిలిచినా అతను వెళ్లేవాడు కాదు. ఇందులో భాగంగానే శనివారం ఉదయం కాంప్లెక్స్ వద్ద ఉన్న పోలీసు హెల్ప్‌డెస్క్ వెనుక భాగంలో ఉన్న టీ కొట్టు పక్కన గంటల తరబడి కూర్చొని అలాగే ఉన్న ఫలంగా ప్రాణాలు విడిచిపెట్టాడు. ఈ విషయాన్ని గమనించిన పరిసర ప్రాంత వ్యాపారులు పట్టణ పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటనా స్థలానికి వచ్చి ఆరా తీయగా నవిరి కాలనీకి చెందిన సాంబమూర్తిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. దీంతో భార్య సరోజని, కుమారుడు వచ్చి గుర్తించారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న గుర్తు తెలియని వ్యక్తి

విజయనగరం టౌన్: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో శనివారం వేకువజామున చోటు చేసుకుంది. దీనికి సంబంధించి రైల్వే పోలీసులందించిన వివరాలిలా ఉన్నాయి. సుమారు 35 నుంచి 40 ఏళ్ల వయసున్న గుర్తు తెలియని వ్యక్తి రెండో నెంబర్ ఫ్లాట్ ఫామ్‌పై భువనేశ్వర్ వైపు వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. బ్లూ జీన్ ప్యాంట్, గులాబీ రంగు చెక్ షర్ట్ ధరించి ఉన్నాడు. అతని చేతిలో చంద్రన్న కానుకల సంచిలో రెండు జతల బట్టలున్నాయి. ఆచూకీ తెలిసిన వారు రైల్వే పోలీసులను సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు.

పై అంతస్తు నుంచి జారిపడి బాలుని దుర్మరణం

పార్వతీపురం: పై అంతస్తు నుంచి జారిపడి మూడేళ్ల బాలుడు ఎన్.రియాన్ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే...పట్టణానికి చెందిన శ్రీకాంత్, శ్రావణి ముద్దుల కుమారుడు రియాన్. తండ్రి శ్రీకాంత్ మెడికల్ రిప్రజెంటిటవ్‌గా పని చేస్తుండగా, తల్లి శ్రావణి నవిరి కాలనీలో ఉన్న మందులో షాపులో విధులు నిర్వహిస్తుంది. శనివారం శ్రావణి తన విధుల నిమిత్తం మందుల షాపునకు వెళ్లగా ఇంట్లో ఆడుకుంటున్న రియాన్ పై అంతస్తు నుంచి కింద పడిపోయాడు. గుర్తించిన స్థానికులు వెంటనే పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రాథమిక వైద్యం అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో విజయనగరం రిఫర్ చేశారు. అక్కడ వైద్యులు విశాఖపట్నం రిఫర్ చేయడంతో మార్గమధ్యలో మృతి చెందినట్టు రియాన్ తాతయ్య దశరథనాయుడు తెలిపారు. ఇదిలా ఉండగా మూడు రోజుల కిందటే రియాన్ మూడో ఏడాదిలోకి ప్రవేశించగా ఇంట్లో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఇంతలోనే ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

యువకులకు గాయాలు

బొండపల్లి: అంబటివలస జాతీయ రహదారిపై రోళ్లవాక జంక్షన్ వద్ద బస్సును ఒవర్‌టేక్ చేసే క్రమంలో వెళ్తున్న లారీ పక్క మార్గంలో వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు... బొండపల్లి గ్రామానికి చెందిన గెద్ద సత్యనారాయణతో పాటు విజయనగరానికి చెందిన బీసెంట్ స్కూలు బస్సు డ్రైవర్ ద్విచక్ర వాహనంపై బొండపల్లి నుంచి విజయనగరం వైపు వెళ్తున్నారు. జాతీయ రహదారిపై అంబటివలస గ్రామం దాటి రోళ్లవాక జంక్షన్ వద్దకు వచ్చేసరికి అతివేగంగా గజపతినగరం వైపు నుంచి విజయనగరం వైపు వెళ్తున్న లారీ బస్సును ఒవర్‌టేక్ చేసి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ద్విచక్ర వాహనం నుజ్జయింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న గెద్ద సత్యనారాయణకు కుడికాలు పూర్తిగా విరిగిపోవడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. వెనుక కూర్చున్న డ్రైవర్ కూడా గాయపడ్డాడు. బాధితులను కేంద్రాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఎస్ఐ సుదర్శన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని అదృశ్యం

పార్వతీపురం: పట్టణంలోని లయన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న ఆకాశం సాయిప్రసన్న శనివారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. మధ్యాహ్నం తన తల్లి సునీత పట్టణంలోని శ్రీలేఖ డిపార్ట్‌మెంటల్ స్టోర్స్‌లో పని చేస్తున్న చోటికి వచ్చి మాట్లాడగా తనకు బిజీగా ఉందని వెళ్లిపోమని చెప్పింది. సాయిప్రసన్న అక్కడి నుంచి వెళ్లిపోయినట్టు తల్లి చెప్పింది. పాఠశాల విడిచిపెట్టిన తరువాత సాయిప్రసన్న ఇంటికి రాకపోవడంతో పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా సాయిప్రసన్న పుస్తకాల బ్యాగ్‌తో పాటుగా క్యారేజ్ కూడా పాఠశాలలోనే ఉన్నట్టు గుర్తించారు. వెదికినా ఆచూకీ లభించకపోవడంతో పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సంతగైరమ్మపేటలో అగ్ని ప్రమాదం

- పశువుల పాక దగ్ధం
- సజీవ దహనమైన రెండు చూడి ఆవులు
- రూ.లక్ష ఆస్తి నష్టం

శృంగవరపుకోట రూరల్: మండలంలోని సంతగైరమ్మపేటలో జాన అప్పలస్వామి అనే రైతుకు చెందిన పశువుల పాక శనివారం కాలి బూడిదవటంతో పాకలో కట్టిన రెండు చూడి ఆవులు సజీవ దహనమయ్యాయి. ప్రమాద సమయంలో గ్రామంలోనే ఉన్న ఎస్.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన జాతీయ సేవా పథకం వలంటీర్లు ఎస్.కోటలోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారమివ్వటంతో సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ రెడ్డి వెంకన్న, సర్పంచ్ గోగాడ సత్యవతి, టీడీపీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సింగంపల్లి సత్యం, ఆలుగుబిల్లి ఎంపీటీసీ రాయవరపు చంద్రశేఖర్ తదితరులు బాధిత రైతు జాన అప్పలస్వామి, కుటుంబీకులను ఓదార్చారు. ఎస్.కోట అగ్నిమాపక కేంద్రం అధికారి బి.అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రమాదంలో రెండు చూడి ఆవులు సజీవ దహనమయినట్టు గుర్తించామని తెలిపారు.



కాలిపోయిన పశువుల శాల, సజీవ దహనమైన రెండు చూడి ఆవులు

ఆర్థిక సాయం..

అగ్ని ప్రమాదంలో రెండు చూడి ఆవులను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన బాధిత రైతు అప్పలస్వామిని పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి ఉమామహేశ్వరి, రిటైర్డు ఆర్పీఎఫ్ హెచ్‌సీ కూనిరెడ్డి వెంకటరావులు పరామర్శించి ఓదార్చటంతో పాటు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

కౌలు రైతు కష్టం బూడిద పాలు



దగ్ధమైన వరి చేనును పరిశీలిస్తున్న వీఆర్‌ఓలు

- జన్నివలసలో వరిచేను దగ్ధం
- రూ.2లక్షలు విలువ చేసే పంట నష్టం

రామభద్రపురం: ఏడాది పాటు కుటుంబమంతా కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతవ్వడంతో ఆ రైతు బాధ అంతా ఇంతా కాదు. గిట్టని వారు ఎవరో నిప్పు పెట్టారో.?లేక ఎలా ముట్టిందో తెలియదు గాని ఆ కౌలు రైతు కష్టం బూడిద పాలైంది. బూడిద పాలైన పంటను చూసి కుటుంబమంతా కన్నీరు మున్నీరై లబోదిబోమంటున్నారు. మండలంలోని జన్నివలస గ్రామంలో శుక్రవారం రాత్రి వరిచేను దగ్ధమైన ఘటన జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు...గెద్ద సత్యం అనే రైతు కొట్టక్కి అమ్మలు యొక్క భూమిని కౌలుకు తీసుకొని వరి పంట సాగు చేశారు. పండిన పంటను కోసి నూర్పు చేయడానికి శుక్రవారం ట్రాక్టర్లతో కళ్లానికి తీసుకొచ్చారు. శుక్రవారం కూలీలు దొరక్కపోవడంతో శనివారం నూర్పులు చేద్దామని కళ్లంలో ఉంచారు. దీంతో శుక్రవారం అర్ధరాత్రి గిట్టని వారు ఎవరో నిప్పుపెట్టారో, లేక అగ్నిప్రమాదం ఎలా జరిగిందో తెలియదుగాని పంట కాలి బూడిదైంది. తెల్లవారి చూసిన సత్యం కుటుంబ సభ్యులతో చెప్పి లబోది బోమన్నాడు. సుమారు 150 బస్తాల ధాన్యంకు సరిపడ పంటచేను ఈ ప్రమాదంలో బూడిదైందని బోరుమన్నారు. సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం సంభవించి ఉంటుందని రోదిస్తున్నారు. వీఆర్‌ఓలు శ్రీరాములు, చొక్కాపు సురేష్‌నాయుడు కాలిపోయిన పంటను పరిశీలించారు.

భవిష్యం

మేషం: కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. మానసిక అశాంతి. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృషభం: రాబడి కన్నా ఖర్చులు పెరుగుతాయి. దూరప్రయాణాలు. బాధ్యతలు పెరుగుతాయి. అనారోగ్యం. వ్యాపారాలు ముందుకు సాగవు. ఉద్యోగాలలో చిక్కులు.

మిథునం: ఆసక్తికరమైన సమాచారం. విందువినోదాలు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలత.



కర్కాటకం: ఆదాయానికి మించి ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

సింహం: నూతన కార్యక్రమాలను ప్రారంభిస్తారు. విలువైన వస్తువులు కొంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూలమైన పరిస్థితి. దేవాలయాలు సందర్శిస్తారు.

కన్య: బంధువులతో తగాదాలు. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. పనుల్లో ఆటంకాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు. కళాకారులకు గందరగోళ పరిస్థితి.

తుల: ఉద్యోగ యోగం. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. పరిస్థితులు అనుకూలిస్తాయి. బంధువుల కలయిక. వ్యాపార, ఉద్యోగాలలో ఒత్తిడులు తొలగుతాయి. దేవాలయ దర్శనాలు.

వృశ్చికం: ఆసక్తికరమైన సమాచారం. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. మీ అంచనాలు నిజమవుతాయి. స్థిరాస్తి వృద్ధి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

ధనుస్సు: ఆదాయం తగ్గుతుంది. మానసిక ఆందోళన. దూర ప్రయాణాలు చేస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

మకరం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. మానసిక ఆందోళన కలిగే అవకాశం ఉంది. ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో ఆటంకాలు. ఆలయ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

కుంభం: ఉద్యోగ ప్రయత్నాలలో ముందడుగు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. సన్నిహితులు, వాహన యోగం. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి దాయకంగా ఉంటాయి.

మీనం: కొత్త విషయాలు గ్రహిస్తారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుంటారు. పరిచయాలు పెరుగుతాయి. మీ ఊహలు నిజం కాగలవు. శుభ వర్తమానాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

దూర ప్రాంతాలకు ఆర్టీసీ సర్వీసుల టైమింగ్స్

విజయనగరం అర్బన్: స్థానిక ఆర్టీసీ బస్‌కాంప్లెక్స్ నుంచి దూరప్రాంతాలకు వెళ్లే పలు సర్వీసుల తాజా టైమింగ్స్‌ను నార్త్ఈస్ట్ కోస్టు అధికారులు ప్రకటించారు. ప్రయాణికుల సౌకర్యార్థం టైమింగ్స్‌ను సవరించి విడుదల చేశామని అధికారులు పేర్కొన్నారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రిజర్వేషన్‌ను చేసుకునే విధంగా ఆన్‌లైన్ సేవలను విస్తరించామని తెలిపారు. పూర్తి వివరాల కోసం 08922–225333 ఫోన్‌కు సంప్రదించాల ని సూచించారు. విజయనగరం పట్టణం మీదుగా నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే బస్సు సర్వీసుల టైమింగ్స్ ఇలా ఉన్నాయి.

- **హైదరాబాద్:** మధ్యాహ్నం 3.15 గంటలకు
- **విజయవాడ:** ఉదయం 6.15, 6.45, 7.15, 8.30, 9.30, 10.30 గంటలకు, మధ్యాహ్నం 12.15, 12.30, 01.15 గంటలకు, 04.30, 05.15, రాత్రి 08.15, 10.30 గంటలకు అర్ధరాత్రి 12.15 గంటలకు,
- **భద్రాచలం:** ఉదయం 05.30 గంటలకు.
- **రాజమండ్రి:** ఉదయం 06.00 గంటలకు, 07.00 గంటలకు, మధ్యాహ్నం 12.15 గంటలకు, మధ్యాహ్నం 02.00 గంటలకు, రాత్రి 07.30 గంటలకు.
- **కాకినాడ:** ఉదయం 08.15 గంటలకు, 08.45 గంటలకు, 09.30 గంటలకు, 10.45 గంటలకు, మధ్యాహ్నం 02.30 గంటలకు, రాత్రి 09.45 గంటలకు.
- **రావులపాలెం:** ఉదయం 09.30 గంటలకు.
- **రామచంద్రాపురం:** ఉదయం 05.00, మధ్యాహ్నం 1.00 గంటలకు.
- **నవరంగపూర్:** ఉదయం 5.00 గంటలకు, 6.00 గంటలకు, 10.15 గంటలకు.
- **జగదల్‌పూర్:** ఉదయం 7.30 గంటలకు, మధ్యాహ్నం 12.00 గంటలకు.
- **జైపూర్:** ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.00 గంటకు, 02.30,గంటలకు, సాయంత్రం 6.00 గంటలకు.
- **దమన్‌జోడి:** ఉదయం 9.15 గంటలకు, మధ్యాహ్నం 3.15 గంటలకు.

విశాఖ విమానాశ్రయం నుంచి విమానవేళలు...

విమానం		రాక	బయలుదేరువేళ	వారం
ఎయిర్ ఆసియా	బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు	07.40	08.05	రోజూ
ఇండిగో	ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/ముంబయ్	07.50	08.20	రోజూ
ఎయిర్ ఇండియా	దుబాయ్/హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ	08.00	08.50	రోజూ
ఎయిర్‌కోస్తా	చెన్నై/హైదరాబాదు–విశాఖ–బెంగుళూరు/జైపూర్	08.20	08.40	రోజూ
ఇండిగో	చెన్నై–విశాఖ–భువనేశ్వర్/కోల్‌కతా	08.25	08.55	రోజూ
స్పైస్‌జెట్	ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు	08.25	08.50	రోజూ
ఎయిర్‌ఇండియా	ఢిల్లీ–విశాఖ–పోర్టుబ్లెయిర్	09.15	09.55	ఆది,బుధ
ఎయిర్‌కోస్తా	బెంగుళూరు–విశాఖ–హైదరాబాదు/చెన్నై	12.35	13.00	రోజూ
ఇండిగో	ముంబయ్/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ముంబయ్	12.30	13.05	రోజూ
ఇండిగో	బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు	12.50	13.20	సోమ,మంగళ, గురు,శని
ఎయిర్‌కోస్తా	తిరుపతి–విశాఖ–తిరుపతి	4.00	14.20	రోజూ
ఎయిర్‌ఇండియా	ముంబయ్/రాయ్‌పూర్–విశాఖ–ముంబయ్	14.00	14.40	రోజూ
ఇండిగో	కోల్‌కత్తా/భువనేశ్వర్–విశాఖ–చెన్నై	14.20	14.45	రోజూ
స్పైస్‌జెట్	చెన్నై/బెంగుళూరు–విశాఖ–బెంగుళూరు/కొచిన్	15.50	16.20	ఆది,మంగళ, బుధ,గురు,శుక్ర,శని
ఇండిగో	భువనేశ్వర్–విశాఖ–భువనేశ్వర్	14.45	15.15	ఆది, బుధ, శుక్ర
ఎయిర్‌ఇండియా	పోర్టుబ్లెయిర్–విశాఖ–ఢిల్లీ	15.05	15.50	ఆది, బుధ
ఇండిగో	ఢిల్లీ/హైదరాబాదు–విశాఖ–హైదరాబాదు/ఢిల్లీ	16.20	16.50	రోజూ
ఎయిర్‌ఇండియా	ఢిల్లీ–విశాఖ–హైదరాబాదు/దుబాయ్	17.10	18.10	రోజూ
ఇండిగో	హైదరాబాదు–విశాఖ–ఢిల్లీ	18.00	18.30	రోజూ

రామతీర్థం ఆలయ సమాచారం



రామతీర్థం ఆలయంలో స్వామి వారి పూజలు, దర్శన వివరాలు.. ప్రతిరోజు వేకువజామున ఐదు గంటలకు ఆలయం తెరిచి 6.30 గంటల వరకు సుప్రభాతం, తీర్థబిందె, శుద్ధి, తిరువారాధన కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 6.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, మంగళాశాసనం కార్యక్రమాలు జరుగుతాయి. అనంతరం 11.30 గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ప్రతిరోజు ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు సీతారాముల నిత్యకల్యాణం జరుగుతుంది. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం ఉంటుంది. మధ్యాహ్నం 12.15 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకు రాత్రిభోగం, మంగళాశాసనం, పవళింపుసేవ కార్యక్రమాలుంటాయి. – నెల్లిమర్ల

విజయనగరం వాతావరణం

గరిష్టం	కనిష్టం
28.8°	14.4°

నేడు : సన్నగా మంచు కురవొచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం చలిగా, మధ్యాహ్నం అనుకూలంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 28డి. కనిష్టం: 14డి.

రేపు : బలమైన గాలులు వీయవచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉదయం చలిగా, పగలు ప్రకాశవంతంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం 28డి. కనిష్టం: 14డి.

మంగళవారం: ఈదురు గాలులు వీయవచ్చు. ఎండ తీవ్రత ఉండి ఉదయం చలిగా, మధ్యాహ్నం ఆహ్లాదంగా, రాత్రి నిర్మలంగా ఉండవచ్చు. గరిష్టం: 29డి. కనిష్టం:15డి.

ఆస్పత్రి ఫోన్ నంబర్లు

ఆస్పత్రి పేరు	ఫోన్ నంబరు
సాయి ఆస్పత్రి	9441936550
వెంకటరామ ఆస్పత్రి	08922-236759
సిటిస్కాన్ డయాగ్నోస్టిక్స్	08922-222022
వెంకటాద్రి ఆస్పత్రి	9440018606
సాయి రమ్య ఆస్పత్రి	9440120277
వెంకటపద్మ ఆస్పత్రి	7702612346

చికెన్ ధరలు (బ్రాయిలర్)

లైవ్	డ్రెస్డ్(విత్‌స్కిన్)	స్కిన్‌లెస్
రూ. 95	రూ. 160	రూ. 170

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100)

విశాఖపట్నం	400–00
విజయనగరం	404–00
శ్రీకాకుళం	404–00

బులియన్

విశాఖపట్నం

బంగారం (24కే. 10గ్రా)	30,760
బంగారం (22కే. 10గ్రా)	28,200
వెండి కిలో	39,500

మీ కోసం

ఐటీఐ అభ్యర్థులకు 'పాలిటెక్నికల్'లో ప్రవేశం

విజయనగరం టౌన్: ఐటీఐ ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు పాలిటెక్నికల్ రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐల కన్వీనర్ ఉమాశంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 8 లోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఈ నెల 9వ తేదీ నుంచి ఫిబ్రవరి 8 వరకు శిక్షణ ఉంటుందని, బ్రిడ్జికోర్సు పరీక్ష ఫిబ్రవరి 9 నుంచి 12 వరకు జరుగుతాయన్నారు.

నేడు 5కే రన్

విజయనగరం పూల్‌భాగ్: జన్మభూమి సందర్భంగా ఆదివారం ఉదయం ఆరున్నర గంటలకు స్థానిక అయోధ్య మైదానం నుంచి 5కే రన్ ప్రారంభమవుతుందని సెట్విజ్ సీఈఓ. ఎం. సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అయోధ్య మైదానం నుంచి కోట జంక్షన్, మూడు లాంతర్లు, గంటస్తంభం, కన్యకా పరమేశ్వరి కోవెల, ఎన్‌సీఎస్ థియేటర్, సీఎంఆర్ షాపింగ్ మాల్, రైల్వే స్టేషన్ రోడ్డు, జిల్లా పరిషత్ కార్యాలయం, ఆర్టీసీ కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్, టీటీడీ కల్యాణ మండపం మీదుగా తిరిగి అయోధ్య మైదానం వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

టీటీడీ సమాచారం



తిరుమలలో శనివారం భక్తుల రద్దీ పెరిగింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 22 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు.
రూ.50 గదులు	–	ఖాళీ లేవు.
రూ.100 గదులు	–	ఖాళీ లేవు.
రూ.500 గదులు	–	ఖాళీ లేవు.

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు.
వసంతోత్సవం	–	ఖాళీ లేవు.
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు.

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్కు
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేసీఆర్ లైవ్ షో
ఉ.08.30 సరదాగా కాసేపు
ఉ.09.30 జ్యూక్ బాక్స్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.11.30 సదరన్ స్పైస్
మ.12.30 ప్రాపర్టీ షో
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 కొత్త ప్రపంచం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.00 రీజనల్ న్యూస్
సా.06.30 న్యూస్ ఫీచర్
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 బోస్
ఉ.09.30 జగతి
మ.12.00 అపరిచితుడు
మ.03.00 కత్తి కాంతారావు
రా.09.00 ఛాలెంజ్




మూవీస్ నౌ
ఉ.06.45 ద రాత్ ఆఫ్ వజ్రా
ఉ.09.00 క్లాష్ ఆఫ్ ద టైటన్స్
ఉ.11.00 ద జంగిల్ బుక్
సా.04.15 రష్ అవర్ 2
సా.06.05 ద అవెంజర్స్




హెచ్‌బీవో
ఉ.06.00 లైసెన్స్ టు వెడ్
ఉ.07.27 గ్రీన్ లాంతర్న్
ఉ.09.30 స్టోర్క్స్
మ.12.42 300
సా.06.56 వార్ డాగ్స్



స్టార్ మూవీస్
ఉ.06.11 పిక్సెల్స్
ఉ.08.04 ద ఇంక్రెడిబుల్స్
ఉ.10.23 కార్స్
మ.12.43 టర్బో
సా.04.42 ఫ్రోజెన్



మా మూవీస్
ఉ.07.00 నిర్ణయం
ఉ.09.00 లీడర్
మ.12.00 సీమటపాకాయ్
సా.06.00 పసివాడి ప్రాణం
రా.09.00 అశోక్



జీ సినిమా
ఉ.04.45 బ్లాక్ అండ్ వైట్
ఉ.10.11 చెన్నై ఎక్స్‌ప్రెస్
మ.01.08 హమ్ ఆప్ కే హై కౌన్
సా.05.27 కమాండో 2
రా.08.00 ఏక్ రిష్తా ద బాండ్ ఆఫ్ లవ్



మీ సేవలో సాక్షి
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.
email: vzmsakshi@gmail.com

విజయనగరం మున్సిపాలిటీ : 8977770986
విజయనగరం అర్బన్ : 9705346345
విజయనగరం రూరల్ : 9494421421
విజయనగరం పూల్‌బాగ్ : 7093095779
గంటస్తంభం : 7093298667
లీగల్ : 9440822666
విజయనగరం ఫోర్ట్ : 9701353779
విజయనగరం టౌన్ : 8985693899,



కండ కలవాడే మనిషోయ్...

ఒకప్పుడు 40, 50 ఏళ్లలో కనిపించే ఆరోగ్య సమస్యలు ఇప్పుడు 20, 30 ఏళ్లలోనే కనిపిస్తుండడం ఆందోళన కలిగించే విషయం. శారీరక శ్రమ తగ్గిపోవడం... నియంత్రణ లేని ఆహారపు అలవాట్లు... మానసిక ఒత్తిడి .. కాలుష్యం.... దురలవాట్లు కారణంగా వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఈ నేపథ్యంలో వైద్యుల దగ్గరకు వెళ్లిన ప్రతి ఒక్కరికీ వారు చెబుతున్న మాట ఒక్కటే.. పౌష్టికాహారం తీసుకోండి.. ఎక్సర్‌సైజ్‌లు చేయండి.. దీంతో చాలామంది ఎక్సర్‌సైజ్‌ల బాట పడుతున్నారు. ఇదిలా ఉంటే యువత ఫిట్‌గా కనిపించడానికి కూడా జిమ్‌ల బాట పడుతున్నారు.

- ఎక్సర్‌సైజ్‌లపై ఆసక్తి పెంచుకుంటున్న యువత
- ఆరోగ్యానికి 'జిమ్'దాబాద్ చెబుతున్న మధ్య వయస్కులు



విజయనగరం మున్సిపాలిటీ:

ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేంత వరకు ఉరుకులు, పరుగుల జీవనానికి మనిషి అలవాటు పడిపోయాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి గురై లేనిపోని రుగ్మతలను కొనితెచ్చుకుంటున్నాడు. దీంతో చాలా మంది వైద్యుల సూచనల మేరకు జిమ్‌లకు పరుగులెడుతుండగా, యువత మాత్రం నలుగురిలో ఫిట్‌గా కనిపించడానికి కండ పెంచుకోవడానికి తాపత్రయం పడుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని జిమ్‌లకు మంచి ఆదరణ లభిస్తుండగా, నిర్వాహకులు కూడా నూతన పరికరాలు అందుబాటులోకి తీసుకువస్తూ యువతను ఆకర్షిస్తున్నారు. ఓ పక్క ఎక్సర్‌సైజ్‌లు చేస్తూనే ఆహార ఆలవాట్లను కూడా మార్చుకుంటున్నారు. రోజుకు వ్యాయామం ద్వారా 500 కేలరీలు ఖర్చు చేసి 1000 కేలరీల ఆహారం తీసుకుంటే ప్రయోజనం ఏమీ ఉండదు. ఈ నేపథ్యంలో 20 శాతం వ్యాయామం చేస్తే .. ఆహారపు అలవాట్లను 80 శాతం మార్చుకోవాలి.

మూడు పద్ధతుల్లో వ్యాయామ సాధన..

ఎత్తు, బరువు , శరీర పరిస్థితిని బట్టి రోజుకు ఎంత వ్యాయామం చేయాలి.. వారంలో ఎన్ని రోజులు చేయాలో ఫిట్‌నెస్ ట్రైనీలను అడిగి తెలుసుకోవాలి. బేసిక్, ఇంటర్, అడ్వాన్స్ దశలను ప్రస్తుతం చాలా మంది వ్యాయామ సాధకులు ఆచరిస్తున్నారు. ఈ దశలను బట్టి వ్యాయామానికి సమయం కేటాయించాల్సి ఉంటుంది. ఏ వయస్సు వారికైనా ఇది వర్తిస్తుంది. బేసిక్‌లో వారానికి మూడు రోజులు గంట చొప్పున వ్యాయామ చేయాలి. ఇంటర్‌లో వారానికి నాలుగు రోజులు గంటన్నర పాటు, అడ్వాన్స్‌లో వారంలో ఐదు రోజులు నుంచి ఆరు రోజులు రెండు గంటల చొప్పున వ్యాయామం చేయాల్సి ఉంటుంది. ఉదయం 6 గంటల సమయం వ్యాయామం చేసేందుకు సరైనదని ఫిట్‌నెస్ ట్రైనీలు చెబుతున్నారు. వీలుకాని వారు సాయంత్రం కూడా సాధన చేసుకోవచ్చు.

ఆహార నియమాలు పాటించాల్సిందే...

వ్యాయామం చేసేటప్పుడు శరీరంలోని నీరంతా చెమట రూపంలో బయటకు వచ్చేస్తుంది. శరీరంలో నీరు శాతం తగ్గిపోతే డీ హైడ్రేషన్ , కిడ్నీ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వ్యాయామం చేసే వారు వీలైనంత ఎక్కువగా నీరు తీసుకోవాలి.

- ఉదయం పూట గుడ్డు, పాలతో పాటు అల్పాహారం తీసుకోవాలి.
- మధ్యాహ్నం అన్నం, పప్పు , కూరలు రాత్రి పూట మొలకలు, గోధుమ రవ్వ ఉప్మా, చపాతి, మల్టీ గ్రెయిన్ చపాతి , ఆకుకూరలు, చేపలు తీసుకోవాలి.
- రాత్రి పూట ఎంత తక్కువగా ఆహారం తీసుకుంటే అంత మంచిది. ఆహారం కూడా క్రమపద్ధతిలో తీసుకోవాలి. లేనిపక్షంలో జీర్ణ వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది.

వార్మప్... కూల్ డౌన్ పద్ధతులు మర్చిపోవద్దు

వ్యాయామ సాధనలో వార్మప్, కూల్ డౌన్ ప్రక్రియలు చాలా ముఖ్యం. ఈ రెండింటినీ తప్పక పాటించాలి. కండరాలను వ్యాయామానికి సిద్ధం చేసేందుకు తొలుత వార్మప్ చేస్తారు. కొన్ని రకాల ప్రక్రియ అనంతరం శరీరంలో ఉష్ణోగ్రత పెరుగుతుంది. శరీర ఉష్ణోగ్రతను సాధారణ స్థాయికి తీసుకువచ్చేందుకు వ్యాయామ అనంతరం కూల్ డౌన్ పద్ధతి పాటించాలి

- పదహారేళ్లలోపు వారిలో కండరాల ఎదుగుదల ఉంటుంది. ఆ వయస్సు వారు స్కిప్పింగ్, పుషప్స్, స్కేటింగ్, జంపింగ్ వంటి సాధనలు చేయాలి.
- 20–35 సంవత్సరాల మధ్య వయసు గల వారు కండరాల పటిష్టత కోసం వర్క్‌వుట్‌లు చేస్తే మంచిది. భుజాలు, కండలు, సిక్స్ ప్యాక్, బాడీ వెయిట్, ఫంక్షనల్ ప్రక్రియలు చేయొచ్చు.
- 30 ఏళ్ల పైబడిన వారు శరీర బరువు, వయస్సు తగ్గట్లుగా వ్యాయామ సాధన చేయాలి. వారంలో మూడు రోజులు వర్క్‌వుట్‌లు, మరో మూడు రోజులు కార్డియో సెషన్ వ్యాయామాలు చేయాలి.
- 30 – 50 ఏళ్ల మధ్య ఉన్న వారు కండరాలు కదలికలకు సంబంధించి వ్యాయామాలు చేయడడం ఉత్తమం.



ట్రైనీ సమక్షంలో..

ట్రైనీ సమక్షంలో ఎక్సర్‌సైజ్‌లు చేయడం మంచిది. కొత్తవారు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి. లేకుంటే అనుభవం ఉన్న వారి వద్ద నుంచి సలహాలు తీసుకోవాలి. ఆరు నెలల తర్వాత సొంతంగా చేసుకునేలా శిక్షణ పొందాలి.
– **ఎన్.సూర్యారావు**, డిఎస్‌డిఓ, విజయనగరం.

ఆహారం ముఖ్యం

వ్యాయామ సాధన చేసే వారు ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. చాలా మంది కొద్దిసేపు వ్యాయామం చేసి అందుబాటులో ఉన్న ఆహారాన్ని పూర్తి స్థాయిలో అస్వాదిస్తారు. మనం చేస్తున్న వ్యాయామానికి తగ్గట్లుగా ఆహారపు అలవాట్లు మార్చుకోవాలి. – **వై.కుసుంబచ్చన్**, విశ్రాంత వ్యాయామ అధ్యాపకుడు, విజయనగరం.

'హుద్‌హుద్' బాధితులకు ఇళ్లు కేటాయించాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

విజయనగరం పూల్‌భాగ్: పట్టణంలోని 13వ వార్డు అశోక్‌నగర్ రోడ్డు పక్కన నివాసముంటున్న 111 మంది పేదలు హుద్‌హుద్ సమయంలో నష్టపోయారని, వారందరికీ ఇళ్లు కేటాయించాలని సీపీఎం విజయనగరం డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బాధితులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాధితులకు గతంలో లంకాపట్నంలో ఇళ్లు ఇస్తామని ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ హామీ ఇచ్చి మరిచిపోయారన్నారు. అధికారులు స్పందించి బాధితులందరికీ లంకాపట్నంలో ఇళ్లు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పి. రమణమ్మ, రామయ్యమ్మ, దాసు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

నవనీత సేవలో శ్రీనివాసుడు



నవనీతసేవ అలంకరణలో శ్రీనివాసుడు

విజయనగరం టౌన్: పట్టణంలోని వివేకానందకాలనీలో కొలువైన వేంకటేశ్వర స్వామి నవనీతసేవ అలంకరణలో భక్తులకు శనివారం దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు వేకువజామునే స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వెన్న, పండ్లతో కూడిన నవనీతసేవ చేశారు. మహిళలు ఆలయ ఆవరణలో ఉన్న తులసి మొక్కల వద్ద దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించి, తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు.

ఎంఈఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం ఫోర్ట్: మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) వారు రూపొందించిన 2018 క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాదిగ ఉద్యోగులకు ఏ సహాకారం కావాలన్నా చేస్తానన్నారు. జిల్లా కేంద్రంలో బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహాం ఏర్పాటు చేయాలని ఎంఈఓఎఫ్ సభ్యులు ఈ సందర్భంగా ఆమెను కోరారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు పెంకి ఇజ్రాయిల్, ప్రధాన కార్యదర్శి అలజంగి రమేష్, బాతా సురేష్, కరుణకార్, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

VUDA PLOTS FOR SALE
Bhogapuram Anandapuram Kothavalasa
9355558899 9355777799

Automobiles

TYRE HORSE
■ **Tyre House :** All Kinds of Tyres & Tubes, Available at Reasonable Prices. Authorised from MRF, Chinna Veedhi, VZM. 9440192783, 225203 [S - 614867]

VEHICLE SALE
■ **SALE - A Brand New-2016** Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradhesh. Ct: 9912395688. [IA-0029]

Education

COACHING CENTRE
■**SSC, SI, Constables, Banks &RRB** Free Demos for New Batch from 8-1-18 Time:10 to 1 & 2 to 5pm .**SURYA ACADEMY,** Kota Jn,VZM. 9949003295 [S-614884]

Real Estate

FLAT FOR SALE
■ **Booking Open 2 B/R Flat 25 Lakhs** 100% Vaasthu, Loan Arranged. Dharmapuri Road, Padmavathi Nagar, 6 Lane, Vizianagaram. Con : 92466 24248. [V- 617882]

PLOT FOR SALE



■ **Bashyam Vuda L.P.N0 : 54 Akkivaram** Jn. Near Tagarapuvalasa beside NH-5 Gated. Com. Fully. Developed. 90, 167, 200, sq. (No-Brokers) 95427 33399. [V- 599932]

అమ్మబడును, కొనబడును
■విజయనగరం పరిసర ప్రాంతాలలో ఇండ్ల స్థలములు అమ్మబడును, కొనబడును. స్థిరాస్తులపై లోన్స్ అధిక మొత్తంలో ఇవ్వబడును. సంప్ర॥ 7036718229 [S - 614859]

HOUSE FOR SALE
■గరివిడి పట్టణంలో గర్భాం వెళ్ళే మెయిన్‌రోడ్ లో రెండు ఫ్లోర్లు ఇల్లు (1600 Sft) అమ్మకానికి కలదు. Rs. 20 L. Direct Contact : 9490844203 [S- 614886]

COMMERCIAL SPACE FOR SALE
■ **Commercial Property Suitable for** Hotel & Service Apartment at Maddilapalem Nr CMR Central, Visakhapatnam. Ph : 93467 74849. [V- 617871]

WANTED SITES
■ **Wanted Sites 200 to 600 sq yds** only Development Basis Vizianagaram and Visakhapatnam. Contact : 92466 24248. [V- 617881]

పండ్లతోట అమ్మకం
■134 ఎకరాల పండ్లతోట నెల్లూరు జిల్లా ఒ జిల్ మండలం ఆర్మేనుపాడు గ్రామం NH15 కు దగ్గర్లో సూర్యవనం అమ్మకం. సంప్ర : 94401 83778, 94917 79999. [P-1505]

Services

BUSINESS OFFER
■శ్రీదుర్గా ఎంటర్‌ప్రైజెస్ః తక్కువ పెట్టుబడి నుండి పేపర్‌ప్లేట్ మెషిన్స్ అమ్మబడును. రా మెటీరియల్ & ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఫ్రీ. 5 సం॥ బైబ్యాక్ అగ్రిమెంట్ కలదు. Ph: 90520 22510 [G-676446]

■నిరుద్యోగులకు శుభవార్త! మీ సామర్థ్యం మీద మీకు నమ్మకం ఉందా Eazyspot. Com app listings ద్వారా డబ్బు సంపాదించుకునే అవకాశం కొరకు సంప్ర: 9100889946, 9100889947. [H-695590]

■తక్కువ పెట్టుబడితో ట్యూబ్ లైట్ చౌక్ తయారు చేస్తూ అధిక ఆదాయం పొందండి. రా మెటీరియల్ మేమే ఇస్తాము. తయారీ సరుకు మేమే కొంటాము. 8978517836, 040-40021822. [H-694987]

GOLD FINANCE



■**Gold Netic** బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

బంగారం కొనబడును
■బ్యాంకులలోను, ప్రైవేట్ సంస్థల లోను తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించి కొనబడును. నోఛార్జేస్ స్పాట్ క్యాష్. సంప్ర: 8790624566. [C-699318]

AYURVEDA
■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభించకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

VAASTHU
■వాస్తు, వాస్తు : మీ ఇల్లు, స్థలాలు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థలకు మార్పులు, చేర్పులు, ఇతర వాస్తు సమస్యలకు సంప్ర : వాస్తు శాస్త్రాలయమ్, అక్కయ్యపాలెం, విశాఖ. ఫోన్ : 82474 45144. [V- 3381]

TOURS & TRAVELS



■ 27/1 గంగాసాగర్ + కామక్య, 18/2 & 6/2 కాశీ, 9/2 & 2/3 రామేశ్వరం, 20/2 & 10/4 పంచద్వారక, 20/2 & 6/3 దివ్యదేశ, 5/2 & 13/3 కేరళ +శబరి, 26/4 చార్‌ధామ్, సాయి చరణ్ ట్రావెల్స్. ఫోన్ : 93983 36779. [V- 599930]

Wanted

■ప్రముఖ **M.N.C లో అవకాశం** కలదు. P/TIME & F/TIME. Any Qualification. Age 18+, No Marketing & No Sales. Contact: 9502727343 (Srinivas) [S- 2985]

■మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ స్త్రీ/పు కావలెను. జీతం:10,000/-పార్ట్‌టైమ్.LIC,అగ్రిగోల్డ్ పెరల్స్‌వారికి& టీము కలవారికి ప్రాధాన్యత VZM. 8179045512 [S - 608734]

■రాఘవేంద్ర ఫైనాన్స్(టూవీలర్) ఆఫీస్‌నందు పనిచేయుటకు Collection Executives కావలెను. సం॥PSR కాంప్లెక్స్, తిరుమల హాస్పిటల్‌ఎదురుగా,VZM. 08922 - 274270 [S- 614924]

■**VZM**లో నూతనంగా ప్రారంభించబడిన సంస్థలో జాబ్ చేయుటకు 32 మంది స్త్రీ/పు కావలెను. Age: 22సం॥లోపు, Q:10th P/F జీతం: 6000 to 18000 రూంఫ్రీ+భోజనం . C:7989549381 [S- 614926]

■ప్రముఖ SLSP Govt (R) సంస్థ నందు పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI డిప్లమో P/F చదివి ఖాళీగా ఉన్న వారు కావలెను. Age: 17to26. జీతం: 5to15 వేలు వరకు. నోఫీజు, రూంఫ్రీ. 80087 29742 [R-857699]

■**Waiters Male/Female Delivery Boys** to work at Madhurawada Restaurant, Vizag. Free Food, Room, Good Salary. Contact : 93461 22991. [V- 122]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322. [B-0886507]

■ గాయత్రి ఓల్డేజ్ హోం విజయవాడలో ముసలి వారికి సేవచేయుటకు స్త్రీ/పు 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం॥, మంచి జీతం కలదు. భోజనం, వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్ కలదు. ✆ 97051 51122, 9553171122, 97051 31122, 95429 61122. [B-0886508]

■ రామకృష్ణ హోం హెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 95051 24000, 95051 25000 [B-0886511]

■ గాయత్రి హోం హెల్త్ కేర్ విజయవాడ కొరకు 100 మంది నర్సులు స్త్రీ/పు (ANM, GNM, B.Sc, MLT, RMP) కావలెను. మంచి జీతం + భోజనం వసతి ఫ్రీ. వ: 20-50 సం. ✆ 9542851122, 9542861122. [B-0886512]

■కొబ్బరి నూనె మిల్లులో వర్కర్‌గా పనిచేయుటకు మగ/ఆడ మనుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. వసతి కల్పించబడును. సెల్: 94401 84658. [R-857811]

■**AP Govt(R)** నూతనంగా ప్రారంభిస్తున్న సంస్థలో పర్మినెంట్‌గా జాబ్ చేయుటకు 7th, 10th, ITI, డిగ్రీ P/F చదివిన యువకులు కావలెను. Age : 17 to 24 లోపు. నోఫీజు రూంఫ్రీ. 90104 89362 [R-980639]

■ఉద్యోమేళా! SHARA గ్రూప్ ఆఫ్ కంపెనీ VZM, SKLM లో ఉద్యోగాలు అ: 10-డిగ్రీ, డిప్లమా జీ: 5000 శిక్షణ తర్వాత 10 వేలు ఆపైన నోఫీ, ఫ్రీ వసతి. 9010420209 [T-0890799]

■మా సంస్థ 22 సం॥లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొత్తగా ప్రారంభించే మా బ్రాంచ్ ఆఫీస్‌లలో పర్మినెంట్‌గా జాబ్‌చేయుటకు 30 సం॥లోపు యువకులు కావలెను. అర్హత : 10th to డిగ్రీ(పాస్/ఫె). సాలరి+బస్‌పాస్+ఫ్రీరూం. 70935 59029. [V- 6163]

■S.C, S.T, B.C, మైనార్టీ నిరుద్యోగ అభ్యర్థులకు కంప్యూటర్ హార్డ్‌వేర్, M.S. ఆఫీస్, ఇంగ్లీష్ నేర్పించి ఉద్యోగ అవకాశము కల్పించబడును. శిక్షణ + హాస్టల్ వసతి ఉచితం. సెల్ : 77028 55999, 73827 66511 [V- 6170]

■ **10th to డిగ్రీ (P/F)** చదివి జాబ్ లేదని నిరుత్సాహంతో వున్నవారికి క్రొత్తగా ప్రారంభించిన వైజాగ్‌లో మరొక ఆఫసులో జాబ్ చేయుటకు యువకులు కావలెను. ✆ 99638 93441 [B-882]

■**Wanted Sales Representatives** for Reputed Surgical Organization in AP (Attractive Package) Mail your to skms.ag@gmail.com [L-604000]

■ప్రముఖ **Digital Store** పని చేయుటకు A.D ఆఫీసర్స్ మరియు సూపర్ వైజర్స్ కావలెను. వయస్సు: 18-45 సం॥లు, జీతం : 12 వేలు. సంప్రదించండి. 93979 33842. [L-688058]

■ పెద్ద వారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 10,000/- ఉచిత భోజనం+ వసతి. ECIL, Hyd. 9502192727, 9000165899. [HA-17107]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరు లోఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, హౌస్ కీపింగ్ (M/F) కావలెను. సంప్ర॥ 9032688849/ 040-48555762/763 [H-694544]

■స్పాట్‌జాయినింగ్‌మీజిల్లాలోగల ప్రముఖ ప్రవేట్ Ltdకంపెనీలలోపనిచేయుటకుసూ॥వైజర్స్, అకౌంటెంట్స్, టీంలీడర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, ITI ఆల్ ట్రేడ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. రూం + భోజనంఫ్రీ.Q:5th-డిగ్రీ.9640053166,9640211329 [G-646]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నరసింగరావు మాస్టారు చిరస్మరణీయుడు

● ఎస్పీ పాలరాజు



మాట్లాడుతున్న ఎస్పీ పాలరాజు

విజయనగరం టౌన్: మహారా జా న్యాయ కళాశాల వ్యవస్థాపక ప్రిన్సిపాల్, జిల్లా న్యాయ సహాయక సభ్యుడు బీఎల్ నరసింగరావు చిరస్మరణీయుడని ఎస్పీ జి.పాలరాజు తెలిపారు. పట్టణంలోని ఓ హోటల్‌లో నరసింగరావు సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింగరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణకు, మంచితనానికి మారుపేరుగా నరసింగరావు నిలిచారన్నారు. ఆయన మన మధ్యన లేకపోయినప్పటికీ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. జిల్లా న్యాయ సహాయ కేంద్రం కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీహరి మాట్లాడుతూ, లీగల్ సర్వీస్ అథారిటీకి నరసింగరావు చేసిన సేవలు చాలా విశిష్టమైనవన్నారు. పీటీసీ ప్రిన్సిపాల్ రాజాశిఖామణి మాట్లాడుతూ, ఆయన వద్ద చదువుకున్న వారెందరో ఉన్నత స్థానాల్లో నిలిచారన్నారు. సభలో అదనపు ఎస్పీ ఏవీ రమణ, వెంకటేశ్వరరావు, గేదెల రామ్మోహనరావు, నాలుగెస్సుల రాజు, బేతా నాగేశ్వరరావు, బేతా సురేష్, హరీష్, శైలజ, కిరణ్మయి, మాధురి, కల్యాణ శ్రీనివాస్, కుటుంబ సభ్యులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వీడియో జర్నలిస్ట్‌ను పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

విజయనగరం మున్సిపాలిటీ: బొబ్బిలిలో జరిగిన జన్మభూమి సభకు వార్తల సేకరణకు వెళ్లి గుండెపోటుకు గురైన ఓ టీవీ వీడియో జర్నలిస్ట్ ప్రకాష్‌ను వైఎస్సార్‌సీపీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, తదితరులు పరామర్శించారు. శనివారం స్థానిక తిరుమల నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్న వీడియో జర్నలిస్టుతో ఆయన మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అంబళ్ల శ్రీరాములునాయుడు, అవనాపు విజయ్, ఎంఎల్‌ఎన్ రాజు, పతివాడ అప్పలనాయుడు, బంటుపల్లి వాసుదేవరావు, పతివాడ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థులు

విజయనగరం రూరల్: జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని దుప్పాడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మరుగుదొడ్ల ఆవశ్యకత, విద్యా వికాసం, మౌలిక వసతుల కల్పనపై హెచ్‌ఎం భాస్కరరావు విద్యార్థులకు వివరించారు. అనంతరం గ్రామంలో జన్మభూమి కార్యక్రమం ఆవశ్యకతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సైలాడ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు భూలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన 'పల్లెటూరి' విచిత్ర వేషధారణలు



విచిత్రవేషధారణల్లో విద్యార్థులు

విజయనగరం అర్బన్: పట్టణంలోని వీటీ అగ్రహారం ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన విద్యార్థుల విచిత్రవేషధారణ కార్యక్రమం పలువురిని అలరించింది. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా పల్లెసిరులు అనే అంశంపై పల్లెటూరు వాతావరణం రూపకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి వేళలో అలరించే గంగిరెద్దులు, హరిదాసులు, కొమ్మదాసరి, రైతు, తెలుగింటి అమ్మాయిల సంచారాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి. నరసింహమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జన్మభూమిలో బాహాబాహీ

- కౌన్సిలర్ దంపతులపై దాడి
- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కౌన్సిలర్ కుటుంబ సభ్యులు



గొడవ పడుతున్న వారిని వారిస్తున్న చైర్‌పర్సన్ అచ్యుతవల్లి

బొబ్బిలి:

బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని గెస్ట్ హౌస్ కాలనీలో మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభ రసాభాస అయింది. వార్డులోని రెండు వర్గాలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇదే క్రమంలో వాదులాట ఘర్షణకు దారితీసి చైర్‌పర్సన్ ఎదుటే బాహాబాహీకి దిగారు. దీంతో వారిని శాంత పరిచేందుకు చైర్‌పర్సన్ అచ్యుతవల్లి సైతం రంగంలోకి దిగాల్సి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే... మున్సిపాలిటీ పరిధిలోని గెస్ట్‌హౌస్ కాలనీలో ఇటీవల ఓ బిల్డర్ అపార్ట్‌మెంట్‌ను నిర్మించారు. దీని పక్కనే శ్మశానం ఉన్న విషయం తెలియక నిర్మించారని, అయితే నిర్మించాక ఆ శ్మశానాన్ని తరలించేందుకు ప్రయత్నాలు జరిగాయి. దీనికి ఐటీఐ కాలనీలోని రెండు వర్గాలతో పాటు పక్కనే ఉన్న ఎస్టీ కాలనీ వాసులు కూడా తగవులు పడుతున్నారు. అయితే శనివారం జన్మభూమి కార్యక్రమం జరుగడంతో ఈ రెండు వర్గాల వారు కాకుండా ఇదే విషయమై స్థానికులు ప్రశ్నించడంతో గొడవ రేగింది. స్థానికులు ఒకరిపై మరొకరు వాదులాడుకుంటూ తోసుకున్నారు. అప్పటికి గొడవ సద్దుమణిగిపోగా ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతున్న సమయంలో కౌన్సిలర్ కాగాన పార్వతి, ఆమె భర్త ప్రభాకర్‌లపై వార్డుకు చెందిన పలువురు దాడి చేసి కొట్టారంటూ కౌన్సిలర్, ఆమె భర్త పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇరువర్గాలూ పోలీసు స్టేషన్‌లో సీఐ డి.మోహనరావుతో మాట్లాడారు. అనంతరం సంఘటనా స్థలానికి వెళ్లి ఇరువర్గాలతో చర్చించారు. కేసు నమోదు చేయలేదని, ఇది కుటుంబ కలహమని సీఐ తెలిపారు.

టెట్ అర్హత పరీక్ష నిబంధనలను సవరించాలి

పార్వతీపురం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) పరీక్ష అర్హత మార్కులను ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల అభ్యర్థులకు 40శాతం డిగ్రీ మార్కులు సాధించిన వారికి అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం డిమాండ్ చేశారు. టెట్ అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 45శాతం, జనరల్ అభ్యర్థులకు 50శాతం మార్కులు డిగ్రీలో పొందిన వారికే టెట్ దరఖాస్తుకు అర్హులుగా నిర్ణయించడం సరికాదన్నారు. గతంలో 2011, 2012 సంవత్సరంలో డిగ్రీలో 40శాతం ఉన్న అభ్యర్థులకు టెట్ అర్హత ఇచ్చిన విషయాన్ని సామల గుర్తు చేస్తూ ప్రస్తుతం టెట్ పరీక్షకు కూడా అవే అర్హత మార్కులుగా పరిగణించాలన్నారు. ప్రతీ ఏడాదికే నిరుద్యోగులకు ఇబ్బందికరంగా నిబంధనలు రూపొందించడం ఎంతవరకు సమంజసమని సామల ప్రశ్నించారు. బీఈడీలో చేరేందుకు డిగ్రీలో 40శాతం ఉన్నప్పుడు, టెట్‌కు 45శాతం ఉండాలని నిబంధన విధించడం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటమేనని సామల తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు టెట్ పరీక్షకు డిగ్రీలో 40శాతం మార్కులు పొందిన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తూ నిబంధనలు సవరించాలని డిమాండ్ చేశారు.

నేడు ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం

బొబ్బిలి రూరల్:

ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశం విజయనగరంలోని అమర్‌భవన్‌లో ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కె.జోగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి మండల, జిల్లా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులంతా హాజరు కావాలని కోరారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

- జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు మురళీమోహన్



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న మురళీమోహన్

విజయనగరం ఫోర్ట్: దళితులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని జిల్లా దళిత చైతన్య సేవా సంఘం అధ్యక్షుడు సోము మురళీమోహన్ అన్నారు. ఈ మేరకు ఎస్పీ పాలరాజుకు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొండపల్లి మండలం గొట్లాం గ్రామంలో దళిత మూగ యువతిపై కొలుసు పైడిరాజు అనే వ్యక్తి దాడి చేసాడని, అదే విధంగా డెంకాడ మండలం మొదవలసగ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో వినతులు ఇవ్వడానికి వెళ్లడానికి సిద్ధమవుతున్న దళితులపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దాడి చేశారని వీరిరువురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలన్నారు. జిల్లాలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో సోము రమణ, కాళ్ల సురేష్‌కుమార్, రౌతు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు ఐక్య పోరాటం

- ఏపీ ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభూజీ



మాట్లాడుతున్న ఏపీ ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ప్రభూజీ

విజయనగరం గంటస్తంభం: కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యంగా పోరాటం చేయాలని నిర్ణయించామని, ఇందుకు సీపీఎస్ పెన్షన్ ఉద్యోగులతో పాటు పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగులతో పెన్షన్ పోరాట సమితి ఏర్పాటు చేశామని ఏపీ ఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు బీహెచ్ఎస్ ప్రభూజీ తెలిపారు. స్థానిక ఎన్జీఓ హోంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ పెన్షన్ విధానం రద్దుపై అనేక పోరాటాలు చేసిన విషయం గుర్తు చేశారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో ఐక్యంగా ఇకపై పోరాడేందుకు పెన్షన్ పోరాట సమితి ఏర్పాటు చేశామన్నారు. ఈ సంఘం ఇకపై ఉమ్మడిగా పోరాట కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 9న తాలూకా స్థాయిలో ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన లేకపోతే ఫిబ్రవరి 10న జిల్లా స్థాయిలో ధర్నా కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పెన్షన్ మంజూరును సామాజిక కోణంలో చూడాలని హితవు పలికారు. యూటీఎఫ్ నాయకులు శేషగిరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఒకే వేదికపైకి వచ్చి పోరాటం చేయడం రాష్ట్ర స్థాయిలో ఇదే ప్రథమమన్నారు. సీపీఎస్ ఉద్యమ చరిత్రలో ఇది గొప్ప విజయమన్నారు. ముఖ్యమంత్రి జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతూ సీపీఎస్ రద్దు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేదని, కేంద్ర ప్రభుత్వం చేయాలంటున్నారని, ఇవన్నీ తమకు తెలియదని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సీఎం పరిధిలో ఉన్నందున రద్దు చేయాల్సిన, చేయించాల్సిన బాధ్యత సీఎంపై ఉందన్నారు. 2019 ఎన్నికల్లో సీపీఎస్ ప్రధాన అంశంగా మార్చుతామని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు ఈశ్వరరావు, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, ఏపీ ఎన్జీఓ సంఘం జిల్లా కార్యదర్శి రమణమూర్తి, విజయనగరం తాలూకా అధ్యక్షుడు కె.సురేష్‌కుమార్, పలు సంఘాల ఇతర నాయకులు పాల్గొన్నారు.

నాలుగొంతుల ధాన్యం కేటాయించాలి

- జేసీకి మిల్లర్ల వినతి



జేసీకి శుభాకాంక్షలు తెలుపుతున్న మిల్లర్లు

విజయనగరం గంటస్తంభం:

బ్యాంకు గ్యారంటీకి నాలుగొంతులు ధాన్యం మిల్లులకు ఇచ్చే విధంగా కృషి చేయాలని జిల్లా మిల్లర్లు సంఘం నాయకులు సంయుక్త కలెక్టరు శ్రీకేష్ బి లఠ్కర్‌ను కోరారు. జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షుడు శివ ఆధ్వర్యంలో మిల్లర్లు రమణమూర్తి, కొండలరావు, అప్పయ్యబాబు తదితరులు కలెక్టరేట్‌లో శనివారం జేసీని కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో మిల్లర్లు ఆర్థికంగా అంత స్థోమత లేనివారు కావడంతో గత మూడేళ్లు ఒక వంతు బ్యాంకు గ్యారంటీ చెల్లిస్తే నాలుగొంతులు ధాన్యం కేటాయించారన్నారు. అయితే ఈ ఏడాది ఇందుకు ఇంకా ప్రభుత్వం అనుమతి రాలేదన్నారు. దీని వల్ల మిల్లింగ్‌కు ధాన్యం తక్కువగా వస్తున్నాయని, ఇది పరోక్షంగా రైతులపై పడుతుందన్నారు. కావున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతి వచ్చేటట్లు చూడాలని కోరారు. ఇందుకు స్పందించిన జేసీ లేఖ రాస్తున్నామన్నారు. అదే విధంగా మిల్లులకు హార్స్ పవర్ కెపాసిటీని బట్టి ధాన్యం కేటాయింపులు చేయాలని కోరారు.

ధనుర్ విద్యతో ఏకాగ్రత

- సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ రుద్రాక్ష ఆస్త్రి

విజయనగరం రూరల్:

పురాతన క్రీడ అయిన ధనుర్ విద్యతో ఏకాగ్రతతో పాటు లక్ష్యాలను పెంపొందించుకోవచ్చునని కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ కల్నాల్ రుద్రాక్ష ఆస్త్రి అన్నారు. ప్రముఖ అధ్యాత్మిక కేంద్రం రామానారాయణంలో శనివారం ధనుర్ విద్య శిక్షణ తరగతులను ఆ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్చరీ ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకు రావచ్చునన్నారు. యువత విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడలను ఎంచుకోవాలన్నారు. ఎన్‌సీఎస్ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ మాట్లాడుతూ రామానారాయణం ప్రాంగణంలో యోగ, ఆధ్యాత్మిక శిక్షణలతో పాటు ధనుర్ విద్యా కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు శిక్షణా తరగతులను నిర్వహించన్నుట్టు తెలిపారు. 16 ఏళ్ల దాటిన యువతీ, యువకులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ధనుర్ విద్య శిక్షకులు త్రినాధ్ గాంధీ, ఎన్‌సీఎస్ ప్రతినిధులు శ్రీనివాసరాజు, రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

18న బొబ్బిలి, సీతానగరం ఎంపీపీల ఎన్నిక

- 12న ఎన్నిక నోటిఫికేషన్

విజయనగరం ఫోర్ట్:

బొబ్బిలి, సీతానగరం ఎంపీపీల ఎన్నికకు ఈ నెల 12న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్టు కలెక్టర్ వివేక్ యాదవ్ శనివారం తెలిపారు. 18న ఉదయం 11 గంటలకు ఎన్నిక నిర్వహిస్తామని తెలిపారు. బొబ్బిలి ఎంపీపీ మృతి చెందడంతో ఆ పదవి ఖాళీ అయింది. సీతానగరంలో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం అక్కడ ఎంపీపీ రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది.

ప్రజా సంకల్ప యాత్ర

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

Praja Sankalpa Yaatra

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతన

సంకల్పానికి సలాం



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



వెల్లువికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కా చెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..





...ు చూస్తూ..

మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది.
ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు..
అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.





జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ

ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

అధైర్యమొద్దు



ఏద్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్చాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్చాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తా ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తా ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకమునుపు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

జాతీయ స్థాయి పోటీలకు లొట్లపల్లి విద్యార్థులు



వర్మీవాష్ తయారు చేసిన విద్యార్థులు, గైడ్‌ను అభినందిస్తున్న మంత్రి నారాయణ, తదితరులు

జామి: జాతీయ స్థాయి వైజ్ఞానిక పోటీలకు మండలంలోని లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రదర్శన ఎంపికైంది. పాఠశాలకు చెందిన పెసల స్వామి (8వ తరగతి), ఎస్.అనిల్ (9వ తరగతి) బయాలజీ ఉపాధ్యాయుడు ఐ. అప్పారావు ఆధ్వర్యంలో వర్మీవాష్ ప్రాజెక్ట్ రూపొందించారు. ఇటీవల నెల్లూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో వర్మీవాష్ ప్రాజెక్ట్ మంచి గుర్తింపు రావడంతో జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ మేరకు విద్యార్థులను మంత్రి నారాయణ శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించి జిల్లాకు, పాఠశాలకు పేరు తీసుకురావాలని ఎంఈఓ జయశ్రీ, పాఠశాల హెచ్‌ఎం బి. సునీత ఆకాంక్షించారు. ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు హైదరాబాద్‌లో జాతీయస్థాయి ప్రదర్శనలు జరుగుతాయని హెచ్‌ఎం తెలిపారు.

ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించాలి..

- జేసీ శ్రీకేష్ బి.లఠ్కర్



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ శ్రీకేష్ బి. లఠ్కర్

విజయనగరం గంటస్తంభం: ఐదో విడత జన్మభూమి కార్యక్రమం ముగింపు సందర్భంగా ఈ నెల 11న జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని జేసీ శ్రీకేశ్ బి. లఠ్కర్ ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాఖల వారీగా ఆస్తులు పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా సేవలందించిన వారికి అవార్డులు ప్రధానం చేయాలన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బీసీ, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్, డీఆర్‌డీఏ సంస్థలు ఆస్తులు పంపిణీ చేసేటట్లు చూడాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో జన్మభూమిని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో జేసీ–2 నాగేశ్వరరావు, డీఆర్వో రాజ్‌కుమార్, సీపీఓ విజయలక్ష్మి, సోషల్ వేల్ఫేర్ డీడీ సునీల్‌రాజ్‌కుమార్, జెడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

5కే రన్‌లో అందరూ పాల్గొనాలి

- కలెక్టర్ వివేక్‌యాదవ్

విజయనగరం గంటస్తంభం: జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం నిర్వహించే ఐదు కిలోమీటర్ల పరుగులో అందరూ పాల్గొనాలని కలెక్టర్ వివేక్‌యాదవ్ పిలుపునిచ్చారు. పరుగు పోటీలు ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగరావు ఈ పరుగులో పాల్గొంటారన్నారు. జిల్లా కేంద్రంలో అయోధ్యామైదానం నుంచి కోట, మూడు లాంతర్లు, గంటస్తంభం, ఎన్సీఎస్, రైల్వేస్టేషన్, బాలాజీ కూడలి మీదగా తిరిగి అయోధ్యామైదానం వరకు పరుగు సాగుతుందన్నారు. విద్యార్థులు, యువత, పట్టణ ప్రజానీకం పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

నేడు కేంద్రమంత్రి అశోక్ రాక

విజయనగరం గంటస్తంభం: కేంద్ర పౌరవిమాయాన శాఖ మంత్రి పి.అశోక్ గజపతిరాజు ఆదివారం సాయంత్రం జిల్లాకు రానున్నారు. రాత్రికి ఇక్కడే బస చేసి 8వ తేదీ ఉదయం గరివిడి మండలం వెదుళ్లవలస జన్మభూమి గ్రామసభలో పాల్గొంటారు. 9న 4.30 గంటలకు తిరిగి బయలుదేరి ఢిల్లీ వెళతారు.

ఈ నిర్లక్ష్యం తగదు...



ఏఆర్‌టీ కేంద్రం

- మందులు మానేస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు
- ఏఆర్‌టీ కోర్స్‌ను మధ్యలోనే వదిలేస్తున్న హెచ్‌ఐవీ రోగులు
- ఇందులో పురుషులే అధికం..

విజయనగరం ఫోర్ట్: బొండపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తికి రెండేళ్ల కిందట హెచ్‌ఐవీ సోకింది. ఆరు నెలల పాటు మందులు వాడి ఆ తర్వాత మానేశాడు. దీంతో అతని ఆరోగ్యం బాగా క్షీణించింది. అలాగే – చీపురుపల్లి మండలానికి చెందిన ఓ వ్యక్తికి హెచ్‌ఐవీ సోకి మూడేళ్లవుతోంది. ఇతను కూడా ఏడాది పాటు ఏఆర్‌టీ కేంద్రం వారు ఇచ్చిన మందులు వాడి మానేశాడు. దీంతో ఇతని ఆరోగ్యం కూడా క్షీణించింది. వీరిద్దరే కాదు జిల్లా వ్యాప్తంగా వందలాది మంది రోగులు నిర్లక్ష్యంతో మందులు వాడడం లేదు. అవగాహన రాహిత్యమో.. ఆయుర్వేదిక్ మందుల పట్ల ఆకర్షితులవ్వడమో తెలియదు కాని చాలామంది రోగులు మందులు మానేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.

జీవిత కాలం పెరుగుతుంది..

హెచ్‌ఐవీ సోకిన వారు ఏఆర్‌టీ కేంద్రంలో ఇచ్చే మందులు వాడడంతో పాటు పౌష్టికాహారం తీసుకుంటే పది నుంచి పదిహేనేళ్ల జీవితం కాలం పెంచుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఒకసారి మందులు వాడినవారు జీవితం కాలం వాడాల్సి ఉంటుంది. ఒకవేళ మధ్యలో మానేస్తే వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి మృత్యువుకు దగ్గర కావాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ప్రభుత్వం కూడా ప్రభుత్వాస్పత్రుల్లో ఏఆర్‌టీ కేంద్రాలు ఏర్పాటు చేసి రోగులకు క్రమం తప్పకుండా మందులు అందజేస్తోంది.

ఏఆర్‌టీ కేంద్రంలో రిజిస్టర్ అయిన రోగులు

జిల్లా కేంద్రంలోని ఏఆర్‌టీ సెంటర్‌లో 11,477 మంది హెచ్‌ఐవీ రోగులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వీరిలో మగవారు 5542 మంది కాగా, 5378 మంది మహిళలున్నారు. 21 మంది ట్రాన్స్‌జెండర్స్, 536 మంది పిల్లలు కూడా ఉన్నారు. వీరిలో ప్రస్తుతం మందులు వాడుతున్నవారు 5788 మంది. కాగా ఇందులో 2464 మంది పురుషులు, 3029 మంది మహిళలు, ఏడుగురు ట్రాన్స్‌జెండర్స్, 288 మంది పిల్లలు ఉన్నారు.

మిగిలిన వారి సంగతేంటి..

రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిలో చాలామంది మందులు వాడడం లేదు. వీరిని చైతన్య పరచాల్సిన బాధ్యత ఎయిడ్స్ నియంత్రణ శాఖ సిబ్బందితో పాటు హెచ్‌ఐవీ నిర్మూలనకు పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలపై ఉంది. అవసరమైతే మందులు మధ్యలో మానేసిన రోగుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించి మందులు వాడించాలి. అయితే సిబ్బంది ఆ దిశగా కృషి చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

వలస పోతున్నారు..

మందులు వాడుతున్న వారిలో చాలామంది ఇతర ప్రాంతాలకు వలస పోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. మరికొంతమంది ఇతర ప్రకటనలకు ఆకర్షితులై కూడా కోర్సు పూర్తిగా వాడడం లేదు. ఏది ఏమైనా మందులు వాడని వారిని గుర్తించి అవగాహన కల్పిస్తాం..

– జి. శంకర్‌రావు, ఎస్ఎంఓ, ఏఆర్‌టీ కేంద్రం

అశ్రునయనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు

- మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండకు నాయకుల పరామర్శ

డెంకాడ: నెల్లిమర్ల మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాతృమూర్తి బడ్డుకొండ పార్వతమ్మ అంత్యక్రియలు స్వగ్రామమైన మోపాడలో అశ్రునయనాల మధ్య శనివారం జరిగాయి. పార్వతమ్మ పార్థివదేహానికి పలువురు రాజకీయ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర పాలకమండలి సభ్యులు పెనుమత్స సాంబశివరాజు, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, పార్టీ జిల్లా రాజకీయ, వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం పార్లమెంట్ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య, నెల్లిమర్ల నియోజకవర్గ సమన్వకర్త పెనుమత్స సురేష్‌బాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొత్స లక్ష్మణరావు, అంబళ్ల శ్రీరాములనాయుడు, ఎంపీపీ కంది చంద్రశేఖరరావు, జెడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు బంటుపల్లి వాసుదేవరావు, ఉప్పాడ సూర్యనారాయణ, పతివాడ అప్పలనాయుడు, చనుమల్లు వెంకటరమణ, మత్స సత్యనారాయణ, జమ్ము శ్రీను, పతివాడ శ్రీను, కంది సూర్యనారాయణ, రొంగలి కనకసింహాచలం, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు, తదితులు బడ్డుకొండను పరామర్శించారు.



బడ్డుకొండను పరామర్శిస్తున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి

'సీఎం వ్యాఖ్యలు విచారకరం'

విజయనగరం రూరల్: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మత్స్యకార సంఘాల నాయకులపై చేసిన వ్యాఖ్యలు విచారకరమని మత్స్యకారుల ఎస్టీ సాధన సమితి విజయనగరం జిల్లా శాఖ, వాడబలిజ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు వంక నరసింగరావు, కొమర నిరంజన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్స్యకారులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని పేర్కొన్నారు. విద్య, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మంది చేపల వేటపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. విశాఖ జిల్లాకు వచ్చిన సీఎంను మత్స్యకారులు కలిసి సమస్యలు వివరిస్తుండగా, అవమానకరంగా మాట్లాడడం తగదన్నారు.

ఓడీఎఫ్ అమలులో 20వ స్థానం..

గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరం • కలెక్టర్ వివేక్‌యాదవ్



మాట్లాడుతున్న కలెక్టర్ వివేక్‌యాదవ్

శృంగవరపుకోట రూరల్: ఓడీఎఫ్ అమలులో దేశంలోని 680 జిల్లాల్లో విజయనగరం 20వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ వివేక్‌యాదవ్ తెలిపారు. మండలంలోని కొత్తూరులో తహసీల్దార్ ఎం.అరుణకుమారి అధ్యక్షతన శనివారం నిర్వహించిన 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జన్మభూమి గ్రామసభల్లో వచ్చిన వినతులను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే జిల్లాకు మంజూరైన 18 వేల పెన్షన్లు, 5,900 రేషన్ కార్డులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 15 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, స్థలాలు లేని వారికి గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్లను నిర్మించాలని ఆదేశించారు. జిల్లాలో గల 3500 అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇంతవరకు 290 కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించామన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ప్రజల భాగస్వామ్యం తప్పనిసరన్నారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ, జిల్లాను ప్రగతి పథంలో నడిపించడంతో పాటు ఓడీఎఫ్ అమలులో జిల్లాకు సముచిత స్థానం తీసుకువచ్చిన కలెక్టర్ వివేక్‌యాదవ్ అభినందనీయుడని కొనియాడారు. తహసీల్దార్ ఎం.అరుణకుమారి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ఆర్‌డీఓ జేవీ మురళి, డ్వామా పీడీ బి.రాజగోపాల్, ఎంపీపీ రెడ్డి వెంకన్న, జెడ్పీటీసీ సభ్యురాలు రామలక్ష్మి, సర్పంచ్ జి.ఉషారాణి, ఎంఈఓ బి.అప్పారావు, టీడీపీ మండల అధ్యక్షుడు జీఎస్ నాయుడు, పలుశాఖల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

చిన్నారులకు సన్మానం

గ్రామసభలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన నాటిక ఆహూతులను అలరించింది. దీంతో చిన్నారులు, ఉపాధ్యాయులను కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు సన్మానించారు.

ప్రజలను మోసగించేందుకే జన్మభూమి

- ముఖ్యమంత్రి జిల్లా పర్యటనతో ప్రజాధనం దుర్వినియోగం
- నాలుగేళ్ల హామీలపై ప్రస్తావించకపోవడం మోసం చేయడమే..
- అసంపూర్తి ప్రాజెక్టులు, స్థానిక జ్యూట్ మిల్లు మూసివేతపై మాట్లాడకపోవడం విచారకరం
- వైఎస్సార్ సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాజకీయ వ్యవహారాల జిల్లా ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం మున్సిపాలిటీ: సీఎం చంద్రబాబు నాయుడు బొబ్బిలిలో జన్మభూమి సభ నిర్వహించి మరోసారి జిల్లా ప్రజలను మోసం చేశారని, ప్రజాధనం దుర్వినియోగం చేయడమే తప్ప ప్రయోజనం లేకుండా పోయిందని వైఎస్సార్ సీపీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు విమర్శించారు. స్థానిక సత్య కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు తన నాలుగేళ్ల పాలనలో ప్రజల కిచ్చిన వాగ్దానాలు ప్రస్తావించకుండా బొబ్బిలి నియోజకవర్గానికి వరాలు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వైద్యకళాశాల ఊసెత్తకపోవడం విచారకరమన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో జిల్లా రూపురేఖలు మారిపోతాయని సీఎం చెప్పడం చూస్తుంటే జిల్లాలో విమానాశ్రయం వచ్చేసిన భ్రమ కలిగిస్తున్నారని, శంకుస్థాపన ఎప్పుడో తెలియని పరిస్థితి ఉందని ఆయన సందేహం వ్యక్తం చేశారు. నాలుగేళ్లుగా అధికారులు భూసేకరణతోనే కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని జంఝావతి, తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టులపై ఆయన ఎందుకు మాట్లాడలేదన్నారు. బొబ్బిలి ప్రాంత రైతులకు 12వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఆయన గతంలో జారీ చేసిన జీఓ ఇంతవరకు అమలు జరగని విషయం ఆయనకు తెలియదా అని ప్రశ్నించారు. మంత్రి సుజయ్ ముఖ్యమంత్రికి జిల్లా సమస్యలు చెప్పకుండా కేవలం తన నియోజకవర్గం సమస్యలు మాత్రమే ప్రస్తావించడం చూస్తుంటే మంత్రికి జిల్లా సమస్యలపై అవగాహన లేదనిపిస్తోందన్నారు. జిల్లాలో మూడువేల మంది కార్మికులు, పదివేల జనాభా ఆధారపడి జీవించే జ్యూట్ పరిశ్రమలు మూతపడితే జిల్లా మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లకపోవడం విచారకరమన్నారు. కొత్తవలసలో ఏర్పాటు చేయనున్న పతంజలి ఆయుర్వేద సంస్థ వలన రైతులకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి పేర్కొనడం విడ్డూరంగా ఉందన్నారు. జన్మభూమి సభకు మహిళలను తరలించేందుకు ఆర్టీసీ బస్సులకు రూ.1200వేలు చొప్పున చెల్లించి ప్రజా ధనాన్ని వృథా చేశారన్నారు. సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ అంబళ్ల శ్రీరాములునాయుడు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, మున్సిపల్ కౌన్సిలర్లు గాడు అప్పారావు, పిలకాదేవి, పిళ్లా పద్మావతి, గంటా చినతల్లి, పార్టీ నాయకులు ఎం.ఎల్.ఎన్.రాజు, పతివాడ అప్పలనాయుడు, బంటుపల్లి వాసుదేవరావు, పతివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు దారుణం

- మోదవలస కొట్లాట ఘటనలో గాయపడిన వారికి పరామర్శ



కేంద్రాస్పత్రిలో క్షతగాత్రులను పరామర్శిస్తున్న వైఎస్సార్ సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

విజయనగరం మున్సిపాలిటీ: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో డెంకాడ మండలం మోదవలస గ్రామానికి చెందిన దళితులపై అధికార పార్టీకి చెందిన నాయకులు దాడికి తెగబడటం దారుణమని వైఎస్సార్ సీపీ జిల్లా రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి మజ్జి శ్రీనివాసరావు అన్నారు. కొట్లాటలో గాయపడి జిల్లా కేంద్రాస్పత్రిలో చికిత్స పొందుతున్నవారిని ఆయన శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమిలో తమ సమస్యలు పరిష్కరించాలని, అడిగిన వారిని తరిమికొట్టి గాయపర్చడంతో పాటు, మహిళ అని చూడకుండా బాలింతపై దాడి చేయడం దారుణమన్నారు. ఈ ఘటనపై కలెక్టర్, ఎస్పీలు స్పందించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు బాధితులకు న్యాయం చేయాలని కోరారు. బాధితులకు అండగా ఉంటామని, న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములనాయుడు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, డెంకాడ మండలాధ్యక్షుడు బంటుపల్లి వాసుదేవరావు, పూసపాటిరేగ మండలాధ్యక్షుడు పతివాడ అప్పలనాయుడు, మోదవలస సర్పంచ్ కనకల రామారావు, ఎం.ఎల్.ఎన్.రాజు, ఒమ్మి శ్రీను, తోట మధు, రెడ్డి వెంకటేష్, పతివాడ సత్యనారాయణ, దాడి శ్రీను, దత్తి సోమునాయుడు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

- దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్



మాట్లాడుతున్న దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్

విజయనగరం ఫూల్ బాగ్: విజయనగరం జిల్లా డెంకాడ మండలం మోదవలస గ్రామంలో దళితులపై దాడిచేసిన టీడీపీ ఎమ్మెల్యే కుమారుడు, వారి అనుచరులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. అమరావతిలో ఉన్న ఆయనకు ఇక్కడ దాడిఘటనను జిల్లా దళిత నాయకులు వివరించారు. దీనిపై ఆయన మాట్లాడుతూ తక్షణమే దళితులపై దాడిచేసిన వారిని అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు, విజయనగరం జిల్లా కార్యదర్శి గోకా రమేష్‌బాబు పాల్గొన్నారు.

మోదవలస బాధితులకు రక్షణ కల్పించాలి

- ఎస్పీని కలిసి వినతినిచ్చిన వామపక్షాల నేతలు



ఎస్పీ పాలరాజుకు ఫిర్యాదు చేస్తున్న వామపక్ష నేతలు

విజయనగరం ఫూల్ బాగ్: డెంకాడ మండలం మోదవలసలో దళితులపై దాడిచేసిన టీడీపీ నాయకులు, వారి అనుచరులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.కామేశ్వరరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్పీ పాలరాజును శనివారం ఆయన కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో దళితులపై దాడులు రోజు రోజుకీ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నెల్లిమర్ల నియోజకవర్గంలో ఇది రెండో సంఘటన అని, మొదట కొవ్వాడ దళితులపై దాడులు చేశారన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తక్షణమే బాధితులకు రక్షణ కల్పించాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

టెట్ శిక్షణకు ప్రవేశ పరీక్ష నేడు

పార్వతీపురం: ఐటీడీఏ ఆధ్వర్యంలో టెట్ శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్టు ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ వి.నారాయణుడు తెలిపారు. వైకేఎం కాలనీలోని గిరిజన యువశిక్షణ కేంద్రంలో పరీక్ష జరుగుతుందన్నారు. ప్రవేశపరీక్ష హాల్‌టికెట్లు ఉదయం 10 గంటల నుంచి పరీక్ష కేంద్రం వద్ద తీసుకోవాలని సూచించారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి గుర్తింపు కార్డులు, పెన్ను, అట్ట తీసుకొని రావాలని కోరారు. పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా శిక్షణకు అవకాశం కల్పిస్తామన్నారు.

జన్మభూమితో ఒరిగేదేమిటి?

- ఎమ్మెల్యే రాజన్నదొర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర

మెంటాడ: రాష్ట్రంలో ఈ నెల 2 నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి–మా ఊరు కార్యక్రమం వల్ల ప్రజలకు చేకూరే ప్రయోజనమేమిటో చెప్పాలని సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలో జక్కువ గ్రామంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన జన్మభూమిలో ఇళ్లకు సంబంధించి 10 లక్షల దరఖాస్తులు వస్తే ప్రభుత్వం 4 లక్షల ఇళ్లను మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో 65 వేల రేషన్ కార్డులు మంజూరు చేస్తే, జిల్లాకు 5 వేల రేషన్ కార్డులు వచ్చాయన్నారు. 100 మంది దరఖాస్తు చేస్తే 20 మందికి కూడా ప్రభుత్వ పథకాలు అందడంలేదని ఆయన ఆరోపించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 45 ఏళ్లకే పింఛన్, ఇతర కులాలకు 60 సంవత్సరాలకు పింఛను మంజూరు చేస్తామన్నారు. వృద్ధులు, వితంతువులకు నెలకు రూ.2 వేలు, దివ్యాంగులకు రూ.3 వేలు చొప్పున పింఛన్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రెడ్డి సన్యాసినాయుడు, రాయిపిల్లి రామారావు, బాయి అప్పారావు, కుపిరెడ్డి శంకరరావు, చెల్లూరు లక్ష్మణరావు, లచ్చిరెడ్డి ఈశ్వరరావు, రెడ్డి అప్పారావు, దాట్ల హనుమంతురాజు పాల్గొన్నారు.

వచ్చారు.. వెళ్లారు.. అంతే...

- జిల్లాకు చంద్రబాబు చేసినది శూన్యం
- 8 సార్లు వచ్చి ఏం చేశారో చెప్పాలి..
- లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి



మాట్లాడుతున్న భీశెట్టి బాబ్జి

విజయనగరం ఫూల్‌బాగ్: సీఎం చంద్రబాబునాయుడు కట్టుకథలు చెప్పడంలో అపార అనుభవం సాధించారని, జిల్లాకు వచ్చిన 8 సార్లు చెప్పించే చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాకు ఎంతో అవసరమైన ప్రభుత్వ వైద్య కళాశాలకోసం సీఎం మాట్లాడలేదని, జిల్లాలోని ఎమ్మెల్యేలు, మంత్రులు చేతకాని వారిలా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజల అభిప్రాయాలు, సమస్యలు చెప్పలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం విజయనగరం జిల్లాలో మూతపడిన జ్యూట్ మిల్లులు, అగ్రిగోల్డ్ బాధితుల సమస్య, ఉపాధిలేక అల్లాడుతున్న యువత, వ్యవసాయం గిట్టుబాటు కాని రైతులు, వలసలు ఆపకపోతే జరిగే ప్రమాదాలు చంద్రబాబుతో ఎందుకు చర్చించలేకపోతున్నారో అర్థంకావటం లేదన్నారు. తక్షణమే జిల్లాకు ప్రభుత్వ వైద్యకళాశాల మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యా సంస్థలు పిల్లలు ఎందుకు జన్మభూమిలో పాల్గొనడంలేదో చెప్పాలని ప్రశ్నించారు. సమావేశంలో పార్టీ నాయకులు టి.కోటేశ్వరరావు, టి.రాజారావు, సిమ్మ శ్రీను, ఎర్నిబాబు, భాస్కర్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే ఏకలవ్య పాఠశాలల ఏర్పాటు



ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

పార్వతీపురం: జిల్లాలో ఏకలవ్య పాఠశాలలను కేవలం కమీషన్ల కోసమే ఏర్పాటు చేసినట్లు ఉందని గిరిజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాలక రంజిత్‌కుమార్ ఆరోపించారు. పార్వతీపురంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల, పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన ఏకలవ్యపాఠశాలను పరిశీలించారు. ఏకలవ్య పాఠశాలల భవన నిర్మాణాల టెండర్లు ఖరారు చూస్తే కమీషన్లకోసమే హడావిడిగా ప్రారంభించినట్లు ఉందన్నారు. ఈ పాఠశాలలో ఒక సెక్షన్‌లో ఉన్న విద్యార్థులకు కనీసం ఇంగ్లిష్ మీడియం పాఠ్యపుస్తకాలు కూడా లేవన్నారు. కూర్చొనేందుకు బెంచీలు లేవని, ఉపాధ్యాయులు సర్దుబాటుపై పనిచేయాల్సి వస్తోందని తెలిపారు. ఇంకోవైపు భద్రగిరి గిరిజన గురుకుల పాఠశాలలో రెండు నెలల కాలం నుంచి ఇంగ్లిష్, హిందీ టీచర్లు లేరని, అక్కడ ఉపాధ్యాయులను నియమించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలనలో రంజిత్‌కుమార్‌తో పాటు మైదాన ప్రాంత గిరిజన నిరుద్యోగ సంఘం నాయకులు శశిభూషణ్ పాల్గొన్నారు.

‘కళలను పరిరక్షించడం మన కర్తవ్యం’

విజయనగరం టౌన్: సంగీత, సాహిత్యాలకు పుట్టినిల్లు అయిన విజయనగరంలో కళలను పరిరక్షిం ంచడం మన కర్తవ్యమని సాంస్కృతిక శాఖ కల్చరల్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సంగీత కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతిభావంతులైన కళా బృందాలతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అనురాధా పరశురామ్, కళాకారులు పాల్గొన్నారు.

10న ‘అంతా రామమయం’

విజయనగరం మున్సిపాలిటీ: తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 10న ‘అంతా రామమయం8 కార్యక్రమం స్థానిక శారదా విద్యాపీఠ్‌లో నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు సముద్రాల గురుప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయిలో అభినవ లవ,కుశలుగా పేరుగాంచిన హైదరాబాద్‌కు చెందిన కంభంపాటి కష్ణ ఆదిత్య, శశాంక్‌లు రామకథను గానం చేస్తారని పేర్కొన్నారు. ప్రజలందరూ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

విద్యార్థి దశ నుంచే సేవాభావం

విజయనగరం అర్బన్: విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. శనివారం స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో పట్టణ శివారు గ్రామమైన దుప్పాడలో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు రావాలంటే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని స్పష్టం చేశారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ దామోదర రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా పీఓ డాక్టర్ సూర్యనారాయణ, దుప్పాడ సర్పంచ్ సైలాడ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు భూలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు టి.రమణ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ యూనిట్ వలంటీర్లు పాల్గొన్నారు.

మార్పు బాలకృష్ణమ్మకు ఘన నివాళి

విజయనగరం అర్బన్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) సీనియర్ నేత మార్పు బాలకృష్ణమ్మ 5వ వర్ధంతిని శనివారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాలకృష్ణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.ఈశ్వర రావు, సీహెచ్‌వీఎస్ఎన్ మూర్తి, ఎన్‌వీవైడీ రాజు, ఐ.చినసత్యనారాయణ, వి.అప్పలరాజు, వై.మధుసూధనరావు, కె.శ్రీనివాసరావు కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుంకరపేట పాఠశాలకు ఫ్యాన్లు, కంచాల వితరణ

విజయనగరం రూరల్: మండలంలోని లిచర్ల పంచాయతీ సుంకరిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు యండవిల్లి నరసింహారావు, అనిల్‌కుమార్ ఫ్యాన్లు, కంచాలు వితరణగా అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత చేతుల మీదుగా విద్యార్థులకు కంచాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అల్లు వెంకటరమణ, సర్పంచ్ సన్యాసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రచారానికే పరిమితం..

- తూతూమంత్రంగా జన్మభూమి
- సమస్యలపై నిలదీసిన వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్



మున్సిపాలిటీ: సమస్యలపై మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ వేణు



రూరల్: బియ్యాల పేట జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీత

విజయనగరం మున్సిపాలిటీ:

సీఎం సందేశం... జన్మభూమి ప్రతిజ్ఞ... నాయకుల ప్రసంగాలతో ఐదో రోజు విజయనగరం మున్సిపాలిటీలో ‘జన్మభూమి – మా ఊరు’ గ్రామ సభలు తూతూమంత్రంగా సాగాయి. మున్సిపాలిటీ పరిధిలో 9, 19, 29, 39 వార్డుల్లో శనివారం గ్రామసభలు నిర్వహించారు. 19వ వార్డులో జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత, మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ పాల్గొన్నారు. నాలుగు రోజుల మాదిరిగానే ఐదో రోజు కూడా అధికారులు, నాయకులు వినతుల స్వీకరణకు, సంక్షేమ పథకాల ప్రచారానికే పరిమితమయ్యారు. అదేవిధంగా 9వ వార్డు పరిధిలో స్థానిక రాజీవ్ క్రీడామైదానం ఆవరణలో జరిగిన గ్రామ సభలో ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ నగర కన్వీనర్ ఆశపు వేణు స్థానిక సమస్యలపై ప్రశ్నించారు. పాత బస్టాండ్ జంక్షన్ నుంచి బీసెంట్ స్కూల్ వరకు రహదారి ఆధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నార న్నారు. అదేవిధంగా వార్డు పరిధిలో గల రాజీవ్ క్రీడామైదానాన్ని అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ హాయంలో ఏర్పాటు చేయగా... కాలక్రమంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. అలాగే ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పార్టీ పట్టణ నాయకులు సత్తరపు శంకరరావు, రెడ్డి గురుమూర్తి, నామాల సర్వేశ్వరరావు, తదితరులు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్‌లకు అందజేశారు.

ఒక పాట.. రెండు నాటికలు..

విజయనగరం రూరల్: మండల పరిధిలోని మలిచర్ల పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమం ఒక పాట, రెండు నాటికలు, మూడు ప్రభుత్వ పథకాల ప్రకటనలతో మమ అనిపించేశారు.

ఐదో విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మీసాల గీత ఆధ్వర్యంలో సుంకరిపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, ఆట పాటలు శ్రోతలను అలరించాయి. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులు, పింఛన్లు, స్కాలర్‌షిప్‌లు సీఎం సహాయ నిధి నుంచి అందిన బీమాలను లబ్ధిదారులు, విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నార న్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకరి సన్యాసమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు ఉమాదేవి, తహసీల్దార్ గోవింద్, ఎంపీడీఓ ఎన్. శ్రీరామ్మూర్తి , మండల శాఖ అధికారులు , గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– బియ్యాలపేటలో...

మండలంలోని బియ్యాలపేటలో జరిగిన గ్రామసభకు ఎమ్మెల్యే మీసాల గీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జన్మభూమి ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అలమండ అప్పలరాజు, తహసీల్దార్ గోవింద్, ఎంపీడీఓ శ్రీరామ్మూర్తి, మండల శాఖాధికారులు పాల్గొన్నారు.

క్షతగాత్రుడ్ని ఆదుకోండి

- లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి



బాధితులు చుక్క సన్యాసిని పరామర్శిస్తున్న భీశెట్టి

విజయనగరం పూల్‌భాగ్: దుండగుల చేతిలో గాయపడి జిల్లా కేంద్రాస్పత్రిలో చికిత్స పొందుతున్న బొండపల్లి మండలం గొట్లాం హరిజనవాడకు చెందిన చుక్క సన్యాసిని ప్రభుత్వమే ఆదుకోవాలని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ డిమాండ్ చేశారు. బాధితుడ్ని శనివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన మూగ కుమార్తె చుక్క ఎర్రమ్మపై కొంతమంది అత్యాచారయత్నం చేస్తుండగా అడ్డుకోబోయిన సన్యాసిపై దుండగులు దాడి చేసి గాయపరిచారన్నారు. బాధితుడ్ని ఆదుకోవడంతో పాటు నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. అనంతరం అధికార పార్టీ నాయకుల చేతిలో గాయపడి చికిత్స పొందుతున్న డెంకాడ మండలం మోదవలస బాధితులను పరామర్శించారు. కార్యక్రమంలో పతివాడ చంద్రరావు, ఎర్నిబాబు, టి. రాజారావు, భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణం కూల్చివేత



అధికారులను నిలదీస్తున్న నాయకులు

విజయనగరం మున్సిపాలిటీ: మున్సిపాలిటీకి చెందిన 120 గజాల స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న కట్టడాన్ని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం కూల్చివేశారు. స్థానిక దాసన్నపేట రింగ్‌రోడ్ సమీపంలోని రాజీవ్‌నగర్ కాలనీకి ఆనుకుని ఉన్న స్థలంలో అక్రమ భవన నిర్మాణం విషయంపై చర్యలు తీసుకునేందుకు మున్సిపల్ అధికారులు వెళ్లగా, స్థానిక అధికార పార్టీ నాయకులు అడ్డగించారు. అయితే భోజన సమయం తర్వాత ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది భవనాన్ని కూల్చివేశారు. ఈ ప్రక్రియను మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారి హరిదాసు పర్యవేక్షించారు.

సామాజిక కార్యక్రమాల్లో ముందుండాలి



దుప్పాడలో ఓడీఎఫ్‌పై ర్యాలీ

విజయనగరం రూరల్: విద్యార్థులు సామాజిక కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రచార కార్యక్రమాల్లో ముందుండాలని ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. మండలంలోని దుప్పాడలో అధిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు సేవా శిబిరాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రత, ఓడీఎఫ్ గ్రామాల అవశ్యకత, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వివరించాలని సూచించారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సర్పంచ్ సైలాడ అరుణ, ఎంపీటీసీ సభ్యురాలు భూలక్ష్మి, ఎన్ఎస్ఎస్ పీఓ అయ్యరాజు, ప్రముఖ సైకాలజిస్ట్ సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

– ధర్మపురిలో ..

పట్టణంలోని 21వ వార్డు ధర్మపురిలో ఎంఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, మొక్కలపెంపకం గ్రామస్తులకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామకృష్ణ, హెచ్ఎం సీహెచ్ నాగకుమర్, విజయభారతి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి సినిమా

హిమగిరి - ఒక్క క్షణం	ఐనాక్స్ :
సప్తగిరి - 2 కంట్రీస్	స్క్రీన్ 1: ఎంసీఏ (మిడిల్ క్లాస్ అబ్బాయి)
లీలామహల్ - ఎంసీఏ	స్క్రీన్ 2: ఒక క్షణం (లవ్ డెస్టినీ)
ఎన్‌సీఎస్ - హలో	స్క్రీన్ 3:జుమాంజీ, టైగర్ జిందా హై
న్యూపూర్ణ - హలో	
ఆదిత్య - జవాన్	
కృష్ణా : జుమాంజి	

What is balanced chemical equation?



A.V. Sudhakar
Subject Expert,
DNR ZP Boys High School,
Podalakur, Nellore

CHEMICAL REACTIONS AND EQUATIONS

Study Plan: Chemical Reactions and Equations is one of the most important chapter in tenth class. There is a chance of asking one '4' marks question, one '2' marks question and some bits from this chapter in the public exam. Student need to develop complete understanding important topics in this chapter.

Important topics in this chapter:

Types of equation - Balanced chemical equation. Types of chemical reactions - Examples, Oxidation - Reduction - Redox reactions, corrosion, Rancidity prevention of corrosion and Rancidity, Electrolysis.

Key Points

1. **Reactants:** The substances which undergo chemical change in the reaction are called reactants.
2. **Products:** The new substances formed in a chemical reaction are called products.
3. **Chemical Equation:** Describing a chemical reaction using least possible words or symbols is called a chemical equation.
4. **Balanced reaction:** A chemical equation in which the number of atoms of different elements on the reactants side are same as these on product side is called balanced reaction.
5. **Exothermic reaction:** Reaction in which heat energy is liberated by the reactants is called exothermic reactions.
6. **Endothermic reaction:** Reaction in which heat energy is absorbed by the reactions is endothermic reaction.
7. **Chemical Combination:** Those reactions in which two or more substances combine to form a single substances are called combination reaction.
8. **Chemical Decomposition:** Those reactions in which a compound splits up into two or more simple substances are known as decomposition reactions.
9. **Chemical displacement:** Those reactions in which one element takes the place of another element in a compound are known as displacement reaction.
10. **Chemical double displacement:** Those reactions in which two compounds react by an exchange of ions to form two new compounds are called double displacement reaction.
11. **Oxidation:** The reaction in which the addition of Oxygen to a substance(or) removal of hydrogen is called oxidation.
12. **Reduction:** The reaction in which addition of hydrogen (or) removal of oxygen is called reduction.
13. **Corrosion:** If metals are exposed to moisture acids etc they tarnish due to the formation of respective metal oxide on their surface. This process is called corrosion.
14. **Rancidity:** Oxidizing food materials and losing their smell and taste is called rancidity.
15. **Antioxidants:** The substances which prevent oxidation of food is called Antioxidants

IMPORTANT QUESTIONS

1. What is balanced chemical equation? Why should chemical equations be balanced.

A. A Chemical Equation is said to be balanced, when the number of atoms of each element is same on both reactants side and product side. Chemical equations should be balanced to satisfy law of conservation of mass which says that mass is conserved during a chemical reactions.

2. Write the balanced chemical equation for the following and identify type of reaction in each case.

a) $\underset{(aq)}{\text{Calcium hydroxide}} + \underset{(aq)}{\text{Nitric acid}} \rightarrow \underset{(\ell)}{\text{Water}} + \underset{(aq)}{\text{Calcium nitrate}}$

A. $Ca(OH)_{2(aq)} + 2HNO_{3(aq)} \rightarrow 2H_2O_{(\ell)} + Ca(NO_3)_{2(aq)}$

Double displacement reaction.

b) $\underset{(s)}{\text{Magnesium}} + \underset{(g)}{\text{Iodine}} \rightarrow \underset{(s)}{\text{Magnesium Iodide}}$

A. $Mg_{(s)} + I_{2(g)} \longrightarrow MgI_{2(s)}$

Chemical combination Reaction.

c) $\text{Magnesium}_{(s)} + \text{Hydrochloric acid}_{(aq)} \longrightarrow \text{Magnesium Chloride}_{(aq)} + \text{Hydrogen}_{(g)}$

A. $Mg_{(s)} + 2HCl_{(aq)} \rightarrow MgCl_{2(aq)} + H_{2(g)}\uparrow$

Chemical displacement Reaction

d) $\text{Zinc}_{(s)} + \text{Calcium Chloride}_{(aq)} \longrightarrow \text{Zinc chloride}_{(aq)} + \text{Calcium}_{(s)}$

$Zn_{(s)} + CaCl_{(ag)} \longrightarrow ZnCl_{2(aq)} + Ca_{(s)}$

Chemical displacement Reaction

3. What do you mean by corrosion? How can you pervert it ?

A. **Corrosion:** When some metals are exposed to moisture, acids etc. They tarnish due to the formation of respective metal oxide on their surface this process is called corrosion.

Ex: i) The black coating on silver.
ii) Green coating on copper.

Corrosion can be prevented or atleast minimized by shielding the metal surface from oxygen and moisture.

It can be prevented by painting, oiling, greasing galvanizing, chrome plating (or) making alloys.

10th Class Special
Physical Science (EM)

4. Explain Rancidity.

A. When food materials containing fats or oils are exposed to air for long time, it gives bad odour. This phenomenon is called rancidity. Rancidity is an oxidation reaction. Hence Rancidity can be prevented by adding antioxidants like vitamin 'C' and Vitamin E. Keeping food in air tight containers helps to slow down oxidation process.

5. Name the reactions taking place in the presence of Sunlight.

A. Decomposition reaction occurs in presence of sunlight and such reactions are called photochemical reactions.

Ex:

1. $2AgBr \xrightarrow{\text{Sunlight}} 2Ag_{(s)} + Br_{2(g)}$
2. $H_{2(g)} + Cl_{2(g)} \xrightarrow{\text{Sunlight}} 2HCl$
3. $6CO_2 + 6H_2O \xrightarrow{\text{Sunlight}} C_6H_{12}O_6 + 6O_2$

6. Give two examples for oxidation - reduction reaction. The reaction in which both oxidation and reduction takes place is called oxidation - reduction (or) redox reactions. If one reactant gets oxidized the other gets reduced.

A. 1. $MnO_2 + 4HCl \rightarrow MnCl_2 + 2H_2O + Cl_2$ Here manganese is reduced. Hydrogen is Oxidize.

2. $Fe_2O_3 + Al \longrightarrow Al_2O_3 + 2Fe$ Here Ferrous is reduced Aluminum is Oxidize.

7. What is Galvanizing?

A. Galvanizing is a method of protecting iron from rusting by coating them a thin layer of zinc.

8. What is an alloy ? Give one example.

A. A metallic substance made by mixing and fusing two or more metals or a metal and a non metal to obtain desirable qualities as hardness lightness and strength is known as alloy.

Ex: Brass, Bronze and Steal.

9. What do you mean by precipitation reaction.

A. The reaction in which an insoluble solid called precipitate is formed that separate from the solution is called a precipitate reaction

Ex. Sodium sulphate reacts with barium chloride to give white precipitate barium sulphte and sodiumchloride.


$Na_2SO_4 + BaCl_2 \rightarrow \underset{(Precipitate)}{BaSO_4 \downarrow} + 2NaCl$

10. What are antioxidants?

A. The substances which prevent oxidation are called antioxidants.

11. Draw the diagram of Electrolysis of water and table the parts.

A.



Electrolysis of water

Bits

1. The decomposition of vegetables into compost in an example of ______ reaction *(Oxidation (or) Fermentation)*
2. The chemical reactions in which energy is absorbed to form a new compound is called _____ *(Endothermic reaction)*
3. The reaction $2N_2O \rightarrow 2N_2 + O_2$ is an example for______reaction. *(Decomposition)*
4. The reaction $Ca + 2H_2O \rightarrow Ca(OH)_2 + H_2$ is an example for ___reaction. *(displacement)*
5. Chemical formula for rust is _______ ($FeO_3.XH_2O$)
6. Flush bags of chips with ____ gas to prevent the chips from getting oxidized. (Nitrogen)
7. Match the following.
   1. Double displacement reaction
   2. Displacement reaction
   3. Decomposition reaction
   4. Combination reaction
   5. Redox reaction

   a) $CaCO_3 \xrightarrow{\text{heat}} Cao + CO_2$
   b) $Fe + CuSO_4 \rightarrow FeSO_4 + Cu$
   c) $NaCl + AgNO_3 \rightarrow AgCl + NaNO_3$
   d) $2PbO + C \rightarrow 2Pb + CO_2$
   e) $H_2 + I_2 \rightarrow 2HI$

A: 1-c; 2-b; 3-a; 4-e; 5-d

The headquarters of ADB is located in..



K.V. Gnana Kumar
Director,
DBS, Hyderabad

BANK
POs, Clerks
Banking Awareness Special

Model Questions

1. The Board of Industrial and Financial Reconstruction (BIFR) came into existence in the year:
a) 1999 b) 1995
c) 1991 d) 1987
e) 1982

2. The headquarters of Asian Development Bank (ADB) is located in:
a) New Delhi, India
b) Beijing, China
c) Manila, Philippines
d) Tokyo, Japan
e) None of the above

3. National Securities Depository Limited is an Indian central securities depository based in:
a) New Delhi
b) Chennai c) Hyderabad
d) Mumbai
e) Bengaluru

4. The Managing Director (MD) of HDFC Bank is:
a) Rajnish Kumar
b) Uday Kotak
c) Shikha Sharma
d) Chanda Kochha
e) Aditya Puri

5. Where RBI cancels the banking license of a banking company, the appeal can be made to:
a) Central Govt.
b) Company law Board
c) High Court
d) Supreme Court
e) No appeal can be made

6. India Infrastructure Finance Company Ltd (IIFCL) is wholly-owned by _____ was set up in the year 2006.
a) NABARD
b) SEBI c) RBI
d) Finance Ministry
e) Government of India

7. The service which is concerned with the financing and collection of account receivables in domestic trade is called:
a) Securitization
b) Factoring c) Forfaiting
d) Bancassurance
e) None of the above

8. A JHF carrying on an ancestral business is included in a Partnership Firm as a partner. In this case the JHF becomes:
a) Limited Liability Partnership
b) Private Ltd Co.
c) Proprietorship firm
d) JHF cannot join as a partner in a firm
e) Public Limited Company

9. National savings certificate matures at the end of:
a) 3 years b) 4 years
c) 5 years d) 6 years
e) 7 years

10. What is the expanded form of the term ALM used in banking sector?
a) Asset Liability Maintenance
b) Asset Liability Management
c) Asset Liability Manipulation
d) Asset Liability Maximization
e) Asset Liability Matching

11. Father of a Minor is sentenced to jail for a criminal offence. Who will be his guardian?
a) Mother b) Legal guardian
c) Father d) Eldest brother
e) None of the above

12. Which of the following is the India's first Credit Rating Agency promoted by the erstwhile ICICI Ltd, along with UTI and other financial institutions?
a) CIBIL b) CRISIL
c) ICRA d) ONICRA
e) None of the above

13. Bank's Lien is:
a) General lien b) Particular lien
c) Contingent lien
d) Special lien e) c & d

14. In pursuance of which one of the following was the General Insurance Corporation of India was formed?
a) General Insurance Business (Nationalizations) Act, 1972
b) Insurance Act, 1938
c) Insurance Amendment Act, 2002
d) IRDA Act, 1999
e) None of the above

15. I 'wish' is a type of flexible Recurring Deposit Scheme that helps you to get benefits viz., same interest rates as of Fixed Deposit and no penalty for not depositing in any month, multiple deposit in every month, etc. Which bank has launched this deposit?
a) ICICI Bank
b) Vijaya bank
c) Central bank
d) Canara bank
e) Dena Bank

16. What does the letter 'S' denotes in the term IFSC?
a) Subscriber b) State
c) System d) Source
e) Systematic

17. Within how many days the CPIO has to provide information under RTI Act?
a) 15 days b) 20 days
c) 30 days d) 45 days
e) 60 days

18. Security Paper Mill (SPM) was formally inaugurated and dedicated to the nation on the 9th March, ____ by the then Deputy Prime Minister, Morarji Desai.
a) 1956 b) 1968
c) 1949 d) 1962
e) 1971

19. What is the full form of 'MAT'?
a) Maximum Alternate Tax
b) Minimum Alternate Tax
c) Maximum Alternate Time
d) Minimum Alternate Time
e) Minimum Applicable Tax

20. Which of the following is not a Negotiable instrument as per N.I. Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

21. Who among the following regulates the Indian Corporate Debt Market?
a) RBI b) NABARD
c) SIDBI d) SEBI
e) PFRDA

22. "Basel Committee on Banking Supervision"s is also known as:
a) Bank for International Settlements Committee
b) Banking Regulation Committee
c) Financial Stability Board
d) Global Financial System
e) None of the above

23. Which of the following is not a negotiable instrument as per N.I.Act?
a) Promissory Note
b) Draft c) TDR
d) Cheque e) All the above

24. Which one of the following set up core banking infrastructure for rural banks?
a) IBA b) NABARD
c) RBI d) SIDBI
e) RIDF

25. What is 'fiat money'?
a) The currency backed by Government Guarantee
b) The currency backed by tangible assets
c) The currency backed by gold reserves
d) The currency backed by budgetary support
e) None of the above

26. Where is the head office of SMERA?
a) Chennai b) Gurugram
c) New Delhi d) Mumbai
e) Bengaluru

27. The Frequent changes made by Banks to their product profile is called?
a) Product Control
b) Product Enhancement
c) Product Enrichment
d) Product Marketing
e) None of the above

28. Which of the following is not correct in respect of issue of Commercial Paper?
a) It can now be issued as a standalone facility
b) It can be issued for Rs. 5 lakhs and multiples of Rs. 5 lakhs
c) CPs can be underwritten by a bank
d) It can be issued for a minimum period of 7 days
e) Loan can be sanctioned against Commercial Paper

29. _____ account is opened by the investor while registering with an investment broker.
a) Fixed Deposit Account
b) Savings Bank Account
c) Recurring Account
d) Demat Account
e) None of the given options is true

30. ____ is a financial market in which share prices are rising or expected to rise.
a) Bear Market
b) Bull Market c) Pig Market
d) High Market
e) None of the above

31. Currency swap is an instrument to manage:
a) Interest Rate Risk
b) Currency Risk
c) Cash flows in different currencies
d) All of the Above
e) None of the given options is true

32. MMID (Mobile Money Identifier) consists of how many digits?
a) 5 digits b) 10 digits
c) 11 digits d) 7 digits
e) 9 digits

33. Reporting of dubious transactions has to be made to which agency?
a) FIU b) DRI c) SEBI
d) NIA e) RBI

34. Sukanya Samriddhi Account can be opened up to age of _______ years only from the date of birth.
a) 5 years b) 10 years
c) 15 years d) 20 years
e) 25 years

35. The 'Smart Vault' is an example of 'Make In India' programme as it has been designed and manufactured by Indians. In this connection a scheme in the name of Smart vault is launched by which Bank?
a) Canara bank
b) Punjab National Bank
c) ICICI Bank-Robotic locker facility
d) Dena Bank e) HSBC

36. The maximum period for which a CD(Certificate of Deposit) can be issued is:
a) 1 month b) 3 months
c) 6 months d) 9 months
e) 1 year

37. ______ Portal is a first of its kind website providing single window for students to access information and also makes application for Educational Loans provided by Banks. It also provides a link to National Scholarship Portal where in students can apply for various Government Scholarships.
a) Vidya Lakshmi
b) Vidya Saraswathi
c) Graduate Loan
d) Trun Vidya e) Prouda Vidya

38. NSDL is the first and largest depository in India, established in:
a) August 2003 b) August 1991
c) August 1989 d) August 1999
e) August 1996

39. The purpose of IRAC (Income Recognition and Asset Classification) norms is to:
a) Bind the financer to obey the guidelines of the regulator
b) Keep the financer with adequate capital
c) Make necessary provisions as applicable
d) Only a & b
e) None of the above

KEY

1) d	2) c	3) d	4) e	5) a
6) e	7) b	8) d	9) d	10) b
11) c	12) b	13) a	14) a	15) a
16) c	17) c	18) b	19) b	20) c
21) d	22) a	23) c	24) b	25) a
26) d	27) b	28) c	29) d	30) b
31) c	32) d	33) a	34) b	35) c
36) e	37) a	38) e	39) c	

నాన్నా చెప్పవా

రోబోకి ఆ పేరు ఎలా వచ్చింది?




రోబో పేరు దేశమంతా మారుమోగిపోతోంది. ఎందుకో మనందరికీ ఇప్పటికే తెలిసే ఉంటుంది. సినిమా సంగతి పక్కనబెడితే, రోబో అంటే ఎలక్ట్రానిక్ ప్రోగ్రామింగ్ ద్వారా పనిచేసే మర మనిషి. 1948లో మొట్టమొదటి ఎలక్ట్రానిక్ రోబోట్‌ని ఇంగ్లండ్‌లోని బ్రిస్టల్‌లో విలియం గ్రే వాల్టర్ రూపొందించారు. 1954లో జార్జి డెవోల్ మొదటి డిజిటల్, ప్రోగ్రామబుల్ రోబోని తయారు చేసి జనరల్ మోటార్స్ అనే కంపెనీకి 1960లో విక్రయించారు. ఆ కంపెనీ వారు వేడివేడి లోహాల ముక్కలను పైకి లేపటానికి వీటిని ఉపయోగించేవారు. ఆ తరవాత రోబోని అణు కార్యక్రమాల్లో శాస్త్రవిజ్ఞాన పరిశోధనల్లో ఉపయోగించేవారు.

రోబో అనే పేరు చెకొస్లవేకియా వారి భాషలోని రోబోటా అనే పదం నుంచి వచ్చింది. చెక్ భాషలో తప్పనిసరి కార్మికుడు అని అర్థం. ఈ రోబోలను అణుధార్మిక సంబంధిత పనులలోని సున్నితమైన దశల్లో ఉపయోగించేవారు. మనిషికి ప్రమాదం కలిగించే పదార్థాలతో పనిచేయటానికి ఈ రోబో ఉపయోగపడుతుందని భావించేవారు. అయితే ప్రస్తుతం అభివృద్ధి చెందిన దేశాల్లో సాధారణ పనులకు కూడా రోబోలపై ఆధారపడుతున్నారు. జపాన్‌లో రోబోలతో ఇంటికి సంబంధించిన అనేక రకాల పనులు కూడా చేయిస్తున్నారు.

రంగులు వేయండి



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




కింద పజిల్ పక్కన ఇచ్చిన పదాలు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

Science Fiction/Fantasy


U	Y	G	O	L	O	N	H	C	E	T	H	S	H
Y	O	U	T	E	R	S	P	A	C	E	E	O	R
S	M	A	G	I	C	C	R	E	H	H	R	S	E
U	F	F	V	I	L	L	A	I	N	L	O	L	T
P	U	A	L	P	R	I	N	C	E	S	S	S	T
E	T	N	C	E	R	U	T	N	E	V	D	A	O
R	U	T	L	S	N	A	A	L	I	E	N	A	P
N	R	A	I	E	L	O	C	A	S	T	L	E	Y
A	I	S	F	O	R	E	S	T	H	A	N	T	R
T	S	Y	H	F	C	E	W	P	A	V	U	Y	R
U	T	I	V	I	P	T	I	I	T	R	U	C	A
R	I	W	F	O	A	T	A	E	S	D	A	O	H
A	C	V	A	E	L	Z	Z	I	R	F	S	M	O
L	F	V	R	A	R	O	A	L	D	D	A	H	L

MAGIC
C.S. LEWIS
PRINCESS
HARRY POTTER
ADVENTURE
FANTASY
SUPERNATURAL
FUTURISTIC
HERO
ROALD DAHL
FOREST
MS FRIZZLE
CASTLE
OUTER SPACE
ALIEN
VILLAIN
TECHNOLOGY

పూరించండి




పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!



సింహం గళ్లపై నుండి నడుచుకుంటూ పైకి వెళ్లి బాల్ తీసుకోవాలి. X మార్క్‌ను దాటుకుంటూ వెళ్లకూడదు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున ఖాళీ గళ్లలో బొమ్మ గీయండి



పద్మశ్రీతోనే హరికథకుల ప్రతిభకు గుర్తింపు


కోటి దంపతులను సత్కరిస్తున్న కళాపీఠం ప్రతినిధులు

సినీ నటి కల్యాణి వినతి

వేడుకగా ప్రారంభమైన ఆదిభట్ల ఆరాధనోత్సవాలు


వెన్‌లాక్ లైబ్రరీలో ఆదిభట్ల విగ్రహానికి నివాళులర్పిస్తున్న కల్యాణి తదితరులు


హాజరైన అభిమానులు

విజయనగరం టౌన్: హరికథ కళాకారుల్లో ఎందరో గొప్ప వారున్నారని.. అలాంటి వారిని భారత ప్రభుత్వం గుర్తించి పద్మశ్రీ ప్రకటించాలని శ్రీ ఆదిభట్ల శ్రీ కళాపీఠం వ్యవస్థాపకురాలు, సినీనటి పడాల కల్యాణీ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదిభట్ల 73వ వర్ధంతిని పురస్కరించుకుని కళాపీఠం ఆధ్వర్యంలో టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో శనివారం ఆదిభట్ల సంస్మరణ పూర్వక హరికథా సప్తాహం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం దాసు ఇంటివద్ద నుంచి ఆయన చిత్రపటంతో వెన్‌లాక్ పార్కు వద్దకు చేరుకుని అక్కడి ఆదిభట్ల విగ్రహానికి అభిషేకం చేసి, పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మహారాజా సంగీత, నృత్య కళాశాలలోని దాసు కాంస్య విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ఆదిభట్ల కళాపీఠం ఆధ్వర్యంలో ఈ నెల 12 వరకూ రోజూ ఉదయం నుంచి రాత్రి వరకూ హరికథా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆదిభట్ల నారాయణదాస నారాయణీయం నాటకం పుస్తకావిష్కరణలు, పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో సంగీత కళాశాల ప్రిన్సిపల్ బురిడి అనూరాధా పరశురామ్, గాత్ర అధ్యాపకుడు బీఏ నారాయణ, సామాజికవేత్త కాపుగంటి ప్రకాష్, కాళ్ల నిర్మల, ఆదిభట్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరికథలు

టీటీడీ కల్యాణ మండపంలో విశాఖకు చెందిన బంగారులక్ష్మి భాగవతారిణి 'మారుతీ చిటికెలు' హరికథ ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకుంది. అనంతరం హైదరాబాద్‌కి చెందిన మల్లంపల్లి సుబ్రహ్మణ్యం భాగవతార్ నిర్వహించిన ఆంజనేయ విజయం హరికథ రక్తి కట్టించింది. సాయంత్రం ఏలూరుకి చెందిన బాలభారతి ప్రదర్శించిన భక్త అంబరీశ, తిరుపతికి చెందిన కృష్ణకుమారి భక్తప్రహ్లాద హరికథలు ఆద్యంతం ఆహూతులను ఆకట్టుకున్నాయి.

ఎంతో ఆనందంగా ఉంది

విజయనగరం గడ్డపై పౌరసత్కారం పొందడం ఎంతో ఆనందంగా ఉంది.. నాన్న గారు సాలూరు రాజేశ్వరరావు ఎక్కడున్నా ఈ సత్కారాన్ని స్వీకరించాలి.. ఎందుకంటే ఆయనకు జిల్లా అంటే ఎనలేని మక్కువ.. అన్నారు ప్రముఖ సినీ సంగీత దర్శకుడు సాలూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. టీటీడీ కల్యాణ మండపం ఆవరణలో శనివారం రాత్రి హరికథా పితామహుడు ఆదిభట్ల 73వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ ఆదిభట్ల శ్రీకళాపీఠం వ్యవస్థాపకురాలు పడాల కల్యాణి యాదవ్ కోటి దంపతులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా నర్తనశాల విద్యార్థుల నృత్యరూపకం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, లోక్‌సత్తా నేతలు భీశెట్టి బాబ్జీ, బుచ్చిబాబు, సుధ, ఆదిభట్ల రవి, కాపుగంటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పైడితల్లి సన్నిధిలో కోటి

శ్రీపైడితల్లి అమ్మవారిని సినీ సంగీత దర్శకుడు సాలూరు కోటేశ్వరరావు దంపతులు శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. మూడులాంతర్ల వద్ద చదురుగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛారణలతో పూజాదికాలను చేశారు. అనంతరం ఆశీర్వచనాలు, ప్రసాదాలను ఆలయ నిర్వాహకులు అందజేశారు.



మబ్బే మసకేసిందిలే

సాయం సమయం.. చలికాలం. ఒక్కసారిగా ఆకాశంలో నల్లని మబ్బులు కమ్ముకున్నాయి. ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించాయి. విజయనగరంలో శనివారం సంధ్యా సమయంలో నింగినిండా నల్లని మబ్బులు కనువిందు చేశాయి.

– ఫొటో : సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

జాతీయ బేస్‌బాల్ పోటీలకు ఎంపిక


కుసుమ, నిషా

విజయనగరం మున్సిపాలిటీ: జాతీయ బేస్‌బాల్ బాలికల చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారిణులు అర్హత సాధించారు. ఈనెల 7 నుంచి 12 వరకు గుజరాత్‌లో రాష్ట్రం దీపానగర్‌లో 27వ జాతీయ స్థాయి జూనియర్స్ బేస్‌బాల్ పోటీలు జరగనున్నాయి. రాష్ట్ర జట్టులోకి రాచకిండాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం.కుసుమ, శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎన్.నిషా ఎంపికయ్యారు. వీరిని బేస్‌బాల్ కోచ్‌లు జె.సతీష్‌కుమార్, ఎన్.సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాయికుమార్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్.వేణుగోపాలరావు అభినందించారు.

వెరైటీ క్యారెట్

మూడు నామాల ఆకారంలో క్యారెట్ దుంప



సాధారణంగా క్యారెట్ దుంప మూడు నుంచి ఐదు సెంటీమీటర్ల పొడవున ఉంటుంది. కానీ ఓ క్యారెట్ దుంప వెంకటేశ్వర స్వామి మూడు నామాలు, శివుని చేతిలో త్రిశూలం ఆకారంలో కనువిందు చేసింది. తెర్లాం మండలం టెక్కలివలస గ్రామానికి సమీపంలో రోడ్డు పక్కన కూరగాయలమ్మే వ్యాపారి వద్ద ఇది కనిపించింది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు వెళ్లిన వారు మూడు నామాలు, త్రిశూలం ఆకారంలో ఉన్న క్యారెట్ దుంపను ఆసక్తిగా తిలకించారు.

– తెర్లాం

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నేడు

గజపతినగరం: గజపతినగరం జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం రావి స్వరాజ్యం మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పురుషుల ఆహ్వాన కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్టు ట్రస్టు చైర్మన్ రావి శ్రీధర్ తెలిపారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ కబడ్డీ అసోసియేషన్ నియమ నిబంధనల మేరకు పోటీలు జరుగుతాయన్నారు. జిల్లా నలు మూలల నుంచి 11 కబడ్డీ జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని చెప్పారు. మొదటి విజేతకు రూ.8 వేలు. రెండో విజేతకు రూ.6 వేలు, మూడో బహుమతి రూ.4 వేలు, నాలుగో బహుమతి రూ.2 వేలు, అయిదో బహుమతిగా రూ.వెయ్యి అందజేయనున్నట్టు తెలిపారు. గంగచోళ్లపెంట గ్రామంలో తల్లిదండ్రులు మరణించడంతో అనాథలైన ఇద్దరు పిల్లలకు నెలకు రూ.5 వేలు చొప్పున ఇస్తున్నామని, సీతారాంపురం గ్రామానికి చెందిన దాలినాయుడు అనే నిరుద్యోగికి గ్రూప్–2 పరీక్షల కోసం రూ.20 వేలు అందజేశామని తెలిపారు. చిట్టాయవలసకు చెందిన శిరిపురపు పెద్దయ్య కుమార్తె నిట్ విద్యాభ్యాసం కోసం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో రూ.6 లక్షలు వితరణ ఇప్పించినట్టు తెలిపారు. సమావేశంలో మండల టీడీపీ అధ్యక్షుడు గంట్రేటి అప్పలనాయుడు, కబడ్డీ నిర్వహణ ఆర్గనైజర్ ఆల్తి తాతబాబు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్‌లో మళ్లీ మంటలు

- జట్టు ఆశ్రమంలోకి పొగ
- న్యాయమూర్తికి ఆశ్రమ నిర్వాహకురాలు ఫిర్యాదు


డంపింగ్‌యార్డులో చెలరేగుతున్న మంటలు

పార్వతీపురం: పార్వతీపురం పట్టణ శివారునున్న డంపింగ్‌యార్డులో శనివారం రాత్రి మంటలు చెలరేగాయి. గతంలో కూడా అనేక పర్యాయాలు మంటలు చెలరేగి పొగ ఎదురుగా ఉన్న జట్టు ఆశ్రమంలోకి వెళ్లడంతో పిల్లలు అస్వస్థులయ్యేవారు. డంపింగ్ యార్డ్ వల్ల తమ పిల్లల ఆరోగ్యం పాడవుతోందని జట్టు ఆశ్రమ నిర్వాహకురాలు పద్మజ మున్సిపల్ అధికారులు, పాలకులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదు. తాజాగా శనివారం రాత్రి డంపింగ్‌యార్డులో మంటల చెలరేగి పొగ ఆశ్రమంలోకి చేరింది. దీంతో నిర్వాహకురాలు పద్మజ నేరుగా రెండో అదనపు జిల్లా జడ్జి హెచ్.చంద్రశేఖర్ వద్దకు వెళ్లి తమ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తెలియజేశారు. దీంతో న్యాయమూర్తి తన సిబ్బందిని డంపింగ్‌యార్డు వద్దకు పంపించి అగ్నిమాపక శాఖకు సమాచారం ఇచ్చి మంటలను అదుపులోకి తీసుకురావాలని ఆదేశించారు. వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు చేరుకుని మంటలను అదుపు చేస్తున్నారు. ఎస్‌ఐ ఎం.రాజేష్ కూడా చేరుకుని మంటలను అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు.


మంటలను అదుపు చేస్తున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది

ప్రజా సంకల్ప యాత్ర

Praja Sankalpa Yaatra

సంకల్పసిద్ధిరస్తు



కల్లూరు శివారులో జగన్‌ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఇబ్బందుల పాలు కావొద్దు



పాడిరైతు కష్టం తెలుసుకుంటూ..

మామయ్య దీవెన



శ్రీనివాసపురంలో చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకుని ముద్దాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

కదిలిన జగన్ దండు



సంకల్పయాత్రలో మేము సైతం అంటూ..

నీ సంకల్పానికి రైట్..రైట్



కల్లూరు శివారులో జగన్‌తో ఆర్టీసీ డ్రైవర్ కరచాలనం

• నీ రాక కోసం



ఎదురు చూపు : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక కోసం

• కేరింత



యువజోరు : కల్లూరులో జగనన్నకు హాయ్

• అదిగో రాజన్న బిడ్డ



ఆనందకేళి : మిద్దెపై నుంచి జననేతను చూస్తూ..

• మళ్లీ రా అన్నా..



తీరిన ముచ్చట : తమ అభిమాన నేతకు అభివాదం చేస్తూ..

• ఆత్మీయ అభివాదం



టాటా : జననేతకు వీడ్కోలు పలుకుతూ..

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని కల్లూరులో జరిగిన ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన ముస్లింలు



ముస్లింలనుద్దేశించి ప్రసంగిస్తున్న జననేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సంకల్పానికి సలాం

శక్తినంతా కూడగట్టుకుని.. లేని సత్తువ తెచ్చుకుని.. వృద్ధాప్యాన్ని పక్కనబెట్టి.. అవ్వాతాతలు కదిలి వస్తున్నారు.. మనవడ్ని చూడాలని.. దీవెనలందించాలని.. జీవిత చరమాంకంలో పింఛను ఆసరా ఇచ్చిన రాజన్న బిడ్డకు సంఘీభావం తెలపాలని..

బాబు వస్తేనే జాబు అన్న మాటలు నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతలో ఆగ్రహం పెల్లుబుకుతోంది. కొత్తవి దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలనూ ఊడబెరుకుతున్న టీడీపీ సర్కారు తీరుపై నమ్మకం పూర్తిగా సడలిపోయింది. ఈ రాష్ట్ర సారథ్యానికి జననేత రావాలని వారంతా సంకల్పిస్తున్నారు.. అందుకే జగన్ సంకల్పయాత్రకు జై కొడుతున్నారు.

బిడ్డల్ని చదివించడానికి అష్టకష్టాలు పడుతున్న తల్లిదండ్రుల్లో 'నవరత్నాలు' కొత్త ఆశల వెలుగుల్ని నింపాయి. ఈ హామీనిచ్చిన జగనన్న స్వయంగా తమ పల్లెకు నడచి వస్తున్నాడని తెలిసి పనులన్నీ పూర్తిచేసుకుని అడుగులో అడుగేస్తున్నారు. ప్రజాసంకల్పం నెరవేరాలని జననేతను అనుసరిస్తున్నారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్రకు రోజురోజుకూ జనస్పందన విశేషంగా పెరుగుతోంది. పల్లెలన్నీ పాదయాత్రలో మేము సైతమంటూ పాలుపంచుకుంటూ విపక్ష నేతకు మద్దతు పలుకుతున్నాయి. జగన్ పాదయాత్ర శనివారం పుంగనూరు నియోజకవర్గంలో దిగ్విజయంగా కొనసాగింది.




ప్రగతి రథానికి బాసట : ఆడపడుచుల తోడుగా..



పెల్లుబికిన ఆగ్రహం : పరీక్షలు నిర్వహించలేదని జననేతతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తున్న డీఎడ్ విద్యార్థినులు



విరిసిన ఆనందం : తమ అభిమాన నేత కోసం పూలు చల్లి ఎదురు చూస్తున్న అక్కాచెల్లెమ్మలు



జన తోరణం..



మా దేవుడు నువ్వు..

• జీవిత చక్రం



కుమ్మరి చక్రాన్ని ఆసక్తిగా పరిశీలిస్తూ..

• చెరగని జ్ఞాపకం



సంతోష సెల్ఫీ : అన్నతో ఆప్యాయంగా సెల్ఫీ దిగుతున్న చెల్లెమ్మ



• ఏమైంది తల్లీ



చల్లావారిపల్లె వద్ద అంధురాలితో మాట్లాడుతున్న జగనన్న

• ఆత్రుత



శ్రీనివాసపురంలో ట్రాక్టర్ పైకెక్కి ఎదురు చూస్తున్న అభిమానులు

• నేనున్నానని



చల్లావారిపల్లె వద్ద అవ్వాతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ..

• మీకు అండగా ఉంటా..



భరోసా : అన్నతో కష్టాలు పంచుకుంటున్న అక్కాచెల్లెమ్మలు

• అధైర్యమొద్దు



ఏద్వకమ్మా : కష్టాలు తెలియజేస్తూ..

కడదాక జగనన్న వెంటే..



ఇచ్ఛాపురం వరకు జగనన్నతోనే.. ప్రజా సంకల్పయాత్రలో మేము సైతం అంటూ పలువురు భాగస్వాములవుతున్నారు. ఇందులో వృద్ధులు, దివ్యాంగులు ఉండడం పలువుర్ని ఆలోచింపజేస్తోంది. అనంతపురానికి చెందిన సాకే ఆంజనేయులు (31), జి రోజా (26) దివ్యాంగులు. వీరు అనంతపురం నుంచి మూడు చక్రాల బండిలో పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలోని గాండ్లపల్లెకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి పాదయాత్ర ప్రారంభించారు. ఇచ్ఛాపురం వరకు తమ అభిమాన నేతతో కలిసి పాదయాత్ర సాగిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

– బి.కొత్తకోట

క్రీడాకారులకు అండగా ఉండాలి



'అన్నా.. చదువుకుని ఆటల్లో బాగా రాణిస్తూ ఉండే క్రీడాకారులకు అండగా నిలబడి మీరు భరోసా ఇవ్వాలి. మీ మాట కోసం క్రీడాకారులు ఆశగా ఎదురు చూస్తూ ఉండారు..' అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఇమామ్ కోరారు. పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె సమీపంలో జననేతను కలిసి క్రీడాకారుల కష్టాలు తెలియజేశారు. వారికి అండగా ఉండాలని కోరారు.

– చిత్తూరు అర్బన్

నా బిడ్డకు ప్రాణభిక్ష పెట్టండి సామి



'సెట్టంత కొడుకయ్యా.. ఇప్పటికే రెండు సార్లు ఆపరేషన్లు చేయించినాం. అయినా వాడి పరిస్థితి మార్లేదు. మీరే ఆదుకోవాలి. నాబిడ్డకు ప్రాణభిక్ష పెట్టాలి సామీ..' అంటూ పుంగనూరు నియోజకవర్గంలోని చల్లావారిపల్లె పంచాయతీ శ్రీనివాసపురానికి చెందిన ఎం.రత్నమ్మ కోరారు. ప్రజాసంకల్పయాత్రలో జననేతను కలిసిన ఆమె తన కుమారుడు ఆంజనేయుల్ని చూపించారు. 21 ఏళ్ల వయస్సున్న కొడుకుకు తలలో ఓ గడ్డ ఉందని.. రెండు సార్లు ఆపరేషన్లు చేయించినా ఫలితం లేకుండా పోతోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించడానికి తమ వద్ద అంత డబ్బుల్లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంజనేయులకు మెరుగైన వైద్య సేవలందించడానికి వెంటనే చర్యలు చేపట్టాలని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సిబ్బందిని ఆదేశించారు.

టూరిజం..ప్రయివేటిజం



'రాష్ట్ర టూరిజం శాఖను ప్రైవేటుపరం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుట్ర పన్నుతున్నారని' ఆ శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు ఆరోపించారు. 2014 ఎన్నికలకు వెళ్లకముందు అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ.. నాలుగేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా చిత్తూరు జిల్లాలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్ర టూరిజం అభివృద్ధి సంస్థ ఉద్యోగుల సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందచేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.